ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★ Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121485

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

పబ్లిక్ రిలేషన్ మేనేజరు, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 313 | విజయవాడ, మే 18, 1970 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

ఆంధ్రప్రదేశ్‌లోని పలుప్రాంతాలలో వడగాడ్పుల ఉధృతం

గుంటూరు, వరంగల్లు, ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలలో 14 మంది మరణం

హైదరాబాద్, మే 17—

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో గత రెండు మూడు రోజులలో వడదెబ్బవల్ల 14 మంది చనిపోయినట్టు తెలుస్తున్నది.

మరణానికి సంబంధించిన అధికారవార్త లేవీ రాష్ట్ర రాజధానికి చేరనప్పటికి అనధికార వార్తలు. పి. టి. ఐ. విలేకరుల వార్తల ప్రకారం ఆంధ్రప్రాంతంలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక గ్రామంలో అయిదుగురు తెలంగాణాలో వరంగల్ జిల్లాలో ఒకరు, ఖమ్మం జిల్లాలో అయిదుగురు వడదెబ్బ మూలంగా చనిపోయినట్టు వదితమవుతున్నది.

భద్రాచలంలో ఇరువురి మృతి

భద్రాచలం నుంచి అందిన వార్త ప్రకారం గ్రామ పంచాయతీలో ఇరువురు వడదెబ్బవల్ల మరణించినట్టు తెలుస్తున్నది. భద్రాచలంలో మొన్నటి ఉష్ణోగ్రత 111 డిగ్రీల ఫారన్‌హైట్.

ఖమ్మం. మధిరలలో నిన్నటి ఉష్ణోగ్రత 117 డిగ్రీలు.

కొత్తగూడెంలో నలుగురి మృతి

హైదరాబాద్, మే 17 — తీవ్ర వడగాడ్పులువీస్తున్న కొత్తగూడెంలో గత వారంలో నలుగురు వడదెబ్బవల్ల చనిపోయారు. మరి 15 గురు వ్యాధిగ్రస్తులైనారు. పట్టణంలోను, పరిసర ప్రాంతాలలోని పెక్కు దుకాణాలను మూసివేశారు. యజమానులు, ఉద్యోగులు పేడిమిని భరించలేకపోవడమే దీనికికారణం.

తెలంగాణాలోని రామగుండం, తూర్పు గోదావరి జిల్లాలోని పిడిదివోలులో నమోదు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెంటిగ్రేడ్. హనుమకొండలో 45 డిగ్రీల సెంటిగ్రేడ్. హైదరాబాద్‌లో 42 డిగ్రీల సెంటిగ్రేడ్ రికార్డయింది.

మర్లపాడులో ఘోర అగ్నిప్రమాదం : 163 ఇండ్లు దగ్ధం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

మధిర, మే 17— ఇక్కడకు సమీపాన గల మర్లపాడు గ్రామము నిన్న సుమారు 11 గంటల నుంచి 4 గంటల వరకు వివరితమైన అగ్ని ప్రమాదమునకు గురిఅయి 163 ఇండ్లు, 28 పొప్పాయములు బిస్మీపటల మయినవి. ఈ విషయం గురించి ఖమ్మం ఫైర్ స్టేషనుకు పోను చేయగా ఊరు కాలిపోయిన తరువాత కూడా రాలేదు.

స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీ దుగ్గినేని వెంకయ్య, తహశీలుదారు ప్రమాద స్థాలను సందర్శించారు. ఈ ప్రమాదమువల్ల సుమారు 3 లక్షల ఆస్తులు నాశనమైనవని, పెక్కుమంది ప్రజలు కట్టుబట్టలతోనే బయటపడినారని. ఎరువుల మేతకూడా బస్మీపటలు మైందని తెలుస్తున్నది.

మధిరలో వడగాడ్పులవల్ల నలుగురి దుర్మరణం

మధిరలో ఎండ వేడిమి వల్ల నిన్న నలుగురు మరణించారు. వారిలో ఒక వృద్ధుడు మామిడికాయల నిమిత్తం

(మిగతా 2వ పేజీలో)

లోకంతీరు

"బెంగాల్ గవర్నర్‌గారికి ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఎవరో తెలీకపోవడ మేమిటి నాన్నా?"

"నీలాగ వీథిబడిలో చదివి వుంటాడనుకున్నావా? ఏఫారిన్ లోనో, కాన్వెంట్‌లోనో చదివి వుంటాడు."

అధికార కాంగ్రెసుతో ఒరిస్సా తెగతెంపులు

శ్రీమతి గాంధి నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటించే తీర్మానం రద్దుకు నిర్ణయం

పార్టీ భావి కార్యక్రమాన్ని రూపొందించడానికి బిజూపట్నాయక్ అధ్యక్షుడుగా ఉపసంఘం ఏర్పాటు

కటక్, మే 17—

అధికార కాంగ్రెసు పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ లోగడ ఆమోదించిన తీర్మానాన్ని ఉపసంహరించు కొనడానికి నిన్న రాత్రి ఇక్కడ ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

పార్టీనుంచి శ్రీ పట్నాయక్ బహిష్కరణ

జగ్‌జీవన్‌రామ్ చర్య

భువనేశ్వర్, మే 17 — ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలమణి రౌత్ రాయ్, మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి బిజూ ఎన్నాయక్‌ను అధికార పక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ బహిష్కరించారు.

[illegible] శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రత్యేక సమావేశంలోని ప్రతిపాదనపై అభిప్రాయాన్ని [illegible] అడిగి తెలుసుకోవడానికి [illegible] నిర్ణయించారు.

[illegible] సభ్యులు అధ్యక్షుడుగా శ్రీ జగ్‌జీవన్ ఆచార్య ఎత్రకొ [illegible]

[illegible] నిర్మాణ [illegible] పార్టీ [illegible] శ్రీ బిజూ పట్నాయక్ మార్గదర్శకత్వంలో

(మిగతా 3 వ పేజీలో)

పిన్న అర్ధరాత్రి వరకు దాదాపు అయిదున్నర గంటలపాటు చర్చలను కొనసాగించిన తర్వాత ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

ఈ తీర్మానం కాంగ్రెసు దళ సూత్ర కార్యక్రమం పట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటించి, దాని అమలుకు చిత్తశుద్ధి పూర్వకంగా కృషి చేయగలమని వాగ్దానంచేసింది.

కాంగ్రెసులో చీలికను ప్రోత్సహించడం తన అభిమతం కాదని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ స్పష్టం చేసింది. దేశంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మించే మహత్తర కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు చీలిక ద్వారా కాక, సమైక్యత ద్వారానే సిద్ధించగలవని కమిటీ అభిప్రాయపడింది.

ఈ కారణాల దృష్ట్యా అధికార కాంగ్రెసు పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఏప్రిల్ 22 వ తేదీన ఆమోదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి కమిటీ నిశ్చయించింది.

శ్రీ ఓజా పట్నాయక్ అధ్యక్షుడుగా ఏడుగురు సభ్యులతో కూడిన ఉపసంఘాన్ని కూడా ఈ సమావేశం ఏర్పాటు చేసింది.

ఈ ఉపసంఘం వారి భావి కార్యక్రమాన్ని, విధానరూపాలను రూపొందిస్తుంది.

వచ్చే నెలలో జరగబోవు కార్యకర్తల రాష్ట్ర సమావేశం ఈ ముసాయిదాను పరిశీలిస్తుంది.

ఈ కొత్తపరిణామం దృష్ట్యా ఒరిస్సాలో శ్రీ బిజూ పట్నాయక్ మార్గదర్శకత్వంలో

(మిగతా 3 వ పేజీలో)

"మతతత్వాన్ని నిర్మూలించకపోతే దేశానికి భవిష్యత్తు లేదు"

జలగామ్‌లో ప్రధాని శ్రీమతి గాంధి హెచ్చరిక

మతంపేరుతో కొన్ని పార్టీలు దేశంలో అల్లర్లను రెచ్చగొడుతున్నాయని విమర్శ

జలగామ్, మే 17—

దేశంలో మతతత్వాన్ని నిర్మూలించకపోతే దేశ భవిష్యత్తు అంధకార బంధురం కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ హెచ్చరించారు.

పునరావాస కేంద్రంలో నిర్వాసితుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె పైవిధంగా చెప్పారు. అయితే ఆ శక్తుల పేర్లు పేర్కొనలేదు.

బీహార్, గుజరాత్, మహారాష్ట్రలలో ఇటీవల జరిగిన మతపరమైన అల్లర్లను గురించి ప్రస్తావిస్తూ, ఇవి దేశ పేరు ప్రతిష్ఠకు మచ్చలుగా వుంటున్నవని ప్రధాని అన్నారు.

మహారాష్ట్రలో ముఖ్యంగా జలగాన్‌లో జరిగిన అల్లర్లు తనకు దాదాకరంగా వున్నవని ప్రధాని చెప్పారు. ఇవి దేశ పురోగమనానికి మరొక అవరోధమని శ్రీమతి గాంధి చెప్పారు.

అల్లర్ల సందర్భంలో గాయాలు వ్యక్తులను, ఒక మతం వారికి తగిలినవికావని, భారతమాతను తగిలినవని ప్రధాని అన్నారు.

ప్రధాని ఇన్‌స్పెక్షన్ బంగాళాపెట్టి నిర్వాసితులను పరామర్శించారు. అక్కడ నిర్వాసితులు అల్లర్లకు సంబంధించిన గాథలను దారుణిత పద్ధతిలో ప్రధానికి వివరించారు.

60 సంవత్సరాల వృద్ధుడు సయ్యద్ మహమద్ ప్రధానితో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఒకప్పుడు రాష్ట్రంలో మత సామరస్యానికి పేరుగాంచినదని. మతకలహాలవల్ల ఆ పేరు పోగొట్టుకున్నదని. ఈ కలహాల వెనుక కొంతమంది నాయకులు కలరని చెప్పారు.

దగ్ధాలయి అనే మహిళ పెట్టి బృందాన్ని దారుణంగా హత్యచేయడం తాను స్వయంగా చూసినట్టు చెప్పింది.

శ్రీమతి ఇందిరాగాంధి బొరంగాబాద్ రాక

మత కలహాలకు గురియైన జలగాన్, భివాండీలలో పర్యటించే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆమె అక్కడ నుంచి హెలికాప్టర్‌లో జలగాన్ వెళ్ళారు.

ఆమెతోపాటు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీ అహమ్మద్ కూడా వచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.జి. రాజాధ్యక్ష కూడా ప్రధానితోపాటు జలగాన్ వెళ్ళారు.

ప్రధానికి బొరంగాబాద్ విమానాశ్రయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ స్వాగతం చెప్పారు.

కిలకత్తాలో పోలీసు కేంద్రంపై దాడి

మూకను చెదరగొట్టడానికి నాలు రౌండ్లు కాల్పులు

కలకత్తా, మే 17— ఉత్తర కలకత్తాలో బజార్ సమీపాన మహిళల మెయిన్ రోడ్డులోగల ఒక పోలీసు కేంద్రంపై నేటి మధ్యాహ్నం దౌర్జన్యపూరితమైన ఒక గుంపు దాడిచేయగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు

రెండు వర్గాలు బాంబులతో, రాళ్ళతో సంపూర్ణసన్నద్ధులయ్యారని. కొంతకాలం దానికి పూర్వమే చేపట్టబడుతున్న పోలీసు బృందంపై బాంబులతో దాడిచేశారని పోలీసులు తెలియజేశారు.

పద్రాను రేవు కార్మికులు సమ్మెను విరమించడం పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి తన హర్షం వ్యక్తం చేశారు.

"మతతత్వ పార్టీలను నిషేధించాలి"

జమ్మూ-కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవ తీర్మానం

శ్రీనగర్, మే 17—

ఇటీవల మతకలహాల మూలంగా ఏర్పడ్డ పరిస్థితులను చక్కబరచడానికి మతతత్వ పార్టీలను నిషేధించాలని జమ్మూ-కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడొక తీర్మానంలో ఏకగ్రీవంగా కోరింది.

రాష్ట్ర కమిటీ ఇక్కడ రెండు రోజులుగా సమావేశమవుతున్నది. కల్లోలాలు గురైన ప్రాంతాలపై శిక్షగా సామూహిక పన్ను విధించాలని కూడా ఆ తీర్మానం సూచించింది.

దేశంలో మత కల్లోలాలు ఒకరకమైన అంతర్యుద్ధ పరిస్థితిని పోలివున్నాయని, మత శక్తులు పైచేరిటీపై ఈ కల్లోలాన్ని ప్రజ్వరిల్లజేశాయని ఆ తీర్మానం విమర్శించింది.

భారతదేశ సైన్యులర్ వ్యవస్థను పిచ్చిన్నం చేసేందుకు పనిగట్టుకుని ఈ శక్తులు ఈ కల్లోలాన్ని సృష్టించాయని ఆ తీర్మానం చెప్పింది.

రసాయనపు ఎరువుల వాడకానికి ప్రోత్సాహం

ప్రత్యేక సంస్థ ఏర్పాటు విషయమై ఢిల్లీ పరిశీలన

మద్రాసు, మే 17— రసాయనపు ఎరువులవాడకం ప్రోత్సాహక మండలిని ఏర్పాటు చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలియవచ్చింది.

ఈ మండలి ఇండియా ప్రభుత్వం, రసాయనపు ఎరువుల పరిశ్రమ సంయుక్తసంస్థగా వుండగలదు. ఏదో ఒకరకం ఎరువు గురించి కాకుండా నాణ్యాన్ని బట్టి ప్రతి ఎరువు గురించి ప్రచారం జరపడం ద్వారా దాని వినియోగాన్ని పెంపొందించడం ఈ సంస్థ లక్ష్యం.

కడచిన కొన్ని సీజన్‌లుగా రసాయనపు ఎరువుల వాడకం అభివృద్ధి 12 14 శాతం మేరకు మాత్రమే వున్నదన్న విషయం ప్రభుత్వానికి ఆందోళన కలిగించింది. వారావ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తులలో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించాలంటే ఎరువుల వాడకం 80 శాతం వరకు పెరగవలసివుంది.

పరవతి విధానంలో లోపాలు వుండడమే కాకుండా ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడానికి చేస్తున్న కృషికూడా తగినంతగా లేదని భావిస్తున్నారు.

ఎరువుల వాడకాన్ని పెంపొందించడానికి ఫ్రెట్రైలైజర్ ప్రొమోషన్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని 1965 లోనే శివరామన్ కమిటీ సిఫారసు చేసింది.

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మే 17— ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం మే 23, 24 తేదీలలో ఇక్కడ సమావేశమౌతుంది.

దేశ రాజకీయ పరిస్థితి గురించి ఈ సమావేశంలో పార్టీ కార్యవర్గం చర్చించగలదని సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ చెప్పారు.

తెలంగాణా ప్రాంతానికి ఉపరాష్ట్ర ప్రతిపత్తి

శ్రీ వి. బి. రాజు సూచనకు తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం నిరాకరణ

హైదరాబాద్, మే 17—

తెలంగాణా ఐక్యసంఘటన అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు కడచిన వారం రాజ్యసభలో, తెలంగాణా ప్రాంతానికి ఉపరాష్ట్ర ప్రతిపత్తి నివ్వాలన్న ప్రతిపాదనను తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ కమిటీ నేడు నిరాకరించింది.

కార్యాచరణ కమిటీ చెయిర్మన్ శ్రీ మల్లికార్జున్ ప్రస్తుతం జైలులో వుండగా, కమిటీ తరఫున శ్రీ కె. రంగారెడ్డి ఒక ప్రకటన చేస్తూ, "అభిప్రాయ సేకరణను ప్రత్యామ్నాయంగా కూడా"తాము ఉపరాష్ట్ర ప్రతిపత్తిని అంగీకరించబోమని తెలియజేశారు.

అభిప్రాయ సేకరణ జరుపుతూ, సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా "ఉపరాష్ట్ర ప్రతిపత్తి"ని కూడా పొందుపరిస్తే తెలంగాణా ప్రజాసమితికి అభ్యంతరం లేదని గిరి వారం సమితి చైర్మన్ శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారని వున్నారు.

తీవ్ర పదజాలంతో కూడిన ప్రకటనలో శ్రీ రంగారెడ్డి, నాయకులుగా చెప్పుకొంటున్న వారి ద్వంద్వవిధానాల పట్ల తెలంగాణా ప్రజలు అప్రమత్తులుగా వుండాలని హెచ్చరించారు.

"రాజకీయ నాయకులను విశ్వసిస్తూవుంటే వారు మనలను తమ స్వప్రయోజనార్థం తిరిగి మోసగిస్తున్నారని, ఆందోళనలో పెక్కు ప్రాణాలు, ఆస్తి ఇంతగా నష్టమైన తర్వాత. వ్యక్తి కార్యాచరణను వూడు కోవలసిన బాధ్యత నుంచి వైదొలగిలాలమని విద్యార్థుల కార్యాచరణ కమిటీ నాయకులు చెప్పారు. ప్రజల సహకారంతో, ఈ రాజకీయవాదుల ద్వంద్వ విధానాలను బహిర్గతం చేయగలమని ఆయన అన్నారు.

గుజరాత్ అసెంబ్లీకి సర్వ ఓటింగు వర్గాలను చి 17వ తేదీనజరగనున్న ఉపఎన్నికలో పోటీచేస్తున్న స్వతంత్ర, ప్రతిపక్షకాంగ్రెసు పార్టీల ఎన్నికల ప్రచారం 1వతేదీ సాయంత్రంతో ముగిసింది.

పటిష్టవంతంగా మత విద్వేషాల అణచివేత

ముస్లిం ప్రతినిధివర్గానికి రాష్ట్రపతి శ్రీ గిరి హామీ

బెంగళూరు, మే 17 దేశంలో మత విద్వేషాన్ని అణచివేయడానికి పటిష్టవంతమైన చర్యలు గైకొనగలమని నగరంలోని ముస్లిం సంస్థల ప్రతినిధివర్గానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హామీ ఇచ్చినట్టు ప్రతినిధి వర్గ సభ్యులు తెలియజేశారు.

మిన్న ఉదయం ఈ ప్రతినిధివర్గం రాష్ట్రపతిని కలుసుకొని, ఇంకా అత్యధికంతోపాటు అన్ని మతసంస్థలను బహిష్కరించాలన్న సూచనతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఉత్తరాదిలోని విస్తృత ప్రాంతాలలో చెలరేగిన మత కల్లోలాలవల్ల తీవ్ర ఆందోళన వ్యక్తపడుతూ. ఇట్టి కల్లోలాన్ని తక్షణమే పటిష్టవంతంగా అరికట్టవలసిందిగా దక్షిణ భారతంలో గల మత సామరస్యాన్ని కాపాడుతూ ఈ కల్లోలాన్ని నెగ్గుట్టగలదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

అగ్నేయాసియాలో ఆర్థిక సుస్థిరత

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి స్కీల్ వివరణ

సిడెల్, మే 17— అగ్నేయాసియా భద్రతను కాపాడడానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థ అవసరమని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్ స్కీల్ చెప్పారు.

ఆ ప్రాంతంలో ఆర్థిక వ్యవస్థ చక్కబడితే అసియా భవిష్యత్తును ఆసియనే నిర్ణయించే పరిస్థితి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అగ్నేయాసియాలో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడడానికి పశ్చిమ జర్మనీ తోడ్పడగలదని ఆయన చెప్పారు.

ప్రాంతీయ ఆర్థిక సహకారం ద్వారా అక్కడ రాజకీయ సుస్థితి నెలకొనవచ్చునని స్కీల్ అన్నారు.

యుద్ధం ద్వారా గాక శాంతి సంప్రదింపుల ద్వారా కంబోడియా తటస్థత్వాన్ని కాపాడాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి చెప్పారు.

అజాంజాహి జౌళి మిల్లుకు 35 లక్షల సహాయం

తెలంగాణా అభివృద్ధి సంఘం నిర్ణయం

వరంగల్లు పోస్టు — గ్రాడ్యుయేట్ కేంద్రానికి అదనపు నిధుల మంజూరు పరిశీలనకు హామీ

వరంగల్లు, మే 17—

స్థానిక అజాంజాహి జౌళిమిల్లు ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, మూతపడకుండా నివారించడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం డెవలెప్‌మెంటు కమిటీ నేడు 35 లక్షల రూపాయలను తాత్కాలికంగా మంజూరు చేసింది.

డెవలెప్‌మెంట్ కమిటీ నేటి ఉదయం ఇక్కడ సమావేశమై అజాంజాహిజౌళిమిల్లు నిర్వహణ గురించి చర్చించింది.

అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన ఎమ్మెల్యే తాత్కాలికంగా 35 లక్షల రూపాయలను గ్రాంటుగా ఇవ్వాలని డెవలెప్‌మెంట్ కమిటీ నిర్ణయించింది.

ఈ మిల్లు ఆర్థిక పరిస్థితి మెరుగుపడి, సమర్థంగా పని చేయడానికి వీలుగా కొంత కాలం తర్వాత మరి 50 లక్షల రూపాయలను కూడా గ్రాంటుగా ఇవ్వగలమని కమిటీ వాగ్దానం చేసింది.

వరంగల్లు మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ పి. ఉమారెడ్డి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ చె. పొక్కారావులో డెవలెప్‌మెంట్ కమిటీసభ్యులతో వరంగల్లు పట్టణానికి నీటి సరఫరా గురించి కూడా చర్చలు జరిపారు.

వట్టణంలో ఏటా ఏర్పడుతున్న నీటి కొరతను తొలగించడానికి దిగువమానేరు నీటి సరఫరా పథకాన్ని అమలుపరచే నిమిత్తం వెంటనే తగిన నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు.

నీటి సరఫరా సమస్యను పరిష్కరించడానికి డెవలెప్‌మెంట్ కమిటీ సహాయం లభించగలదని శ్రీ పొక్కారావు హామీ ఇచ్చారు.

డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు తర్వాత ఇక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని సందర్శించారు. వారు జిల్లా కలెక్టరును అయన గృహంలో కలుసుకొని చర్చలు జరిపారు.

పోస్టు-గ్రాడ్యుయేట్ కేంద్రానికి అవసరంగా నిధులను కేటాయించవలసిందిగా వారిని కమిటీ సభ్యులు కోరారు.

తెలంగాణా ప్రాంతంలో గిరిజన సంక్షేమానికి ఒక కోటి రూపాయలను మంజూరు చేసినట్టు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ పొక్కారావు ప్రకటించారు.

శ్రీ వి. వి. గిరి విదేశ పర్యటన

జూన్ ఎనిమిదవ తేదీన స్విట్జర్‌లెండ్ పయనం

కోయంబత్తూరు, మే 17 — రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి జూన్ ఎనిమిదవ తేదీన స్విట్జర్‌లెండ్ పర్యటనకు బయలుదేరుతున్నారు. ఆయన స్విట్జర్‌లెండు, ఫిన్‌లెండు, పోలెండు సందర్శిస్తారు. జూన్ 20 వ తేదీన తిరిగి ఢిల్లీ వస్తారు.

శ్రీ గిరి ఇక్కడ ప్రెస్ కాన్ఫరెన్సులో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన బెంగళూరు నుంచి ఉపరాష్ట్రపతి వెంకటగిరి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

కొట్టాయం, ఆలాప్పీ రైల్వే మార్గంలో నియ్యం దొంగ రవాణాను అరికట్టడానికి ఏర్పాటుచేసిన సివిల్ పోలీసులు పశ్చిమ దిని తగ్గించినట్టు నెల్లూరు వార్త.

1970 మే 18 సోమవారం
శ్రీ సాధారణనామ సంవత్సర వైశాఖ శు॥ ద్వాదశి
ద్వాదశి: ఉ॥ 9–25 చిత్త: రా॥ 8–10
వర్జ్యం: ఏ॥ 10–18 నుంచి 11–59 వరకు
* * *
1970 మే 19 మంగళవారం
శ్రీ సాధారణనామసంవత్సర వైశాఖ శు॥ త్రయోదశి
త్రయోదశి: ఉ॥ 9–50 స్వాతి: రా॥ 8–52
వర్జ్యం: ఉ॥ 8–38 నుంచి 10–25 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

గవర్నర్ శ్రీ ధావన్

ఇంగ్లీషులో ఒక లోకోక్తి వున్నది — "ఇగ్నొరెన్స్ ఈజ్ బ్లిస్" అని అజ్ఞానమే ఆనందమట.

మన పూర్వ ఋషులు ఆనందం పొందడానికి జ్ఞానమార్గాన్ని ఉపదేశించారు. సంపూర్ణ జ్ఞానం ఆనందానికి కారణమని వారి ఉద్దేశం. పాశ్చాత్యులు దీన్నే తిరగేసి చెప్పారు. సంపూర్ణమైన అజ్ఞానం కూడా ఆనందానికి కారణం కాగలదని వారు అభిప్రాయపడ్డారు.

పాశ్చాత్యుల అభిప్రాయంతో పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్ ఏకీభవిస్తున్నట్టుకనబడుతుంది. ఆయనకు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఎవరో తెలియదట. "ఇగ్నొరెన్స్ ఈజ్ బ్లిస్" అనే లోకోక్తిపై ఆయనకు సమ్మతం వున్నట్టుంది.

కలకత్తాలోని ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కమిటీవారు తమ సంఘానికి గౌరవపోషకుడుగా వుండవలసిందిగా శ్రీ ధావన్‌ను కోరారట. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఎవరో, ఆయన పుట్టుపూర్వోత్తరాలు ఏమిటో, ఆయన ఏమి ఘనకార్యాలు చేశాడో తెలిసేగాని, ఆ సంఘానికి తాను పోషకుడుగా వుండడానికి అంగీకరించలేనని శ్రీ ధావన్ సమాధానమిచ్చారట.

లోకసభలో మొన్న కొన్ని ప్రతిపక్షాల వారు ఆరోపించినట్టు శ్రీ ధావన్ ఈ సమాధానం ఇచ్చిన మాట నిజమైతే ఆయన అజ్ఞానానికి ఆశ్చర్య పడవలసిందే. విద్యాసాగర్ ఎవరనీ ఏ రెండవ తరగతి, మూడవ తరగతి విద్యార్థిని అడిగినా చెబుతాడు. విద్యాసాగర్ బెంగాలీ వాడైనా విద్యావేత్తగా, సంఘ సంస్కర్తగా, ఒక మహా పురుషుడుగా ఆయన పేరు అఖిల భారతంలో ఏ పాటి విద్యావంతుడైన వాడికైనా సుపరిచితమైనది.

శ్రీ ధావన్ ఒక రాష్ట్రానికి అధిపతి. అంతేకాదు విద్యాసాగర్ ఏ బెంగాల్‌లో జన్మించాడో ఆ బెంగాల్ రాష్ట్రానికి ప్రస్తుతం ఆయన అధిపతి. ఆయన విద్యాసాగర్ పేరు విని వుండక పోవడం ఆశ్చర్యకరమే.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో అభ్యర్థులు వ్రాసే విచిత్ర సమాధానాలు అప్పుడప్పుడు పత్రికలకు ఎక్కుతూ వుంటాయి. గాంధిని ఎరగని వారు, నెహ్రూ పేరు వినని వారు, తాజ్ మహల్ ఆఫ్రికాలోని ఒక వన్య మృగమని వ్రాసేవారు—ఇంకా రకరకాల విద్యావంతులు ఆ పరీక్షలలో బయటపడుతూ వుంటారు.

అందరికీ తెలిసినదే ఒక "జోక్" వున్నది: వెనుకటికొక స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ స్కూలును తనిఖీచేస్తూ "చేమన శతకం ఎవరు వ్రాశారని ఒక కుర్రవాడిని అడిగాడట. విద్యార్థి బెదిరిపోయి తాను వ్రాయలేదని, తాను ఏ పాపం ఎరగనని సమాధానం చెప్పాడట. ఇన్‌స్పెక్టరు ఉపాధ్యాయుని పిలిచి "ఈ విద్యార్థి ఇలా అంటున్నాడేమిటి?" అని గద్దించాడట. ఉపాధ్యాయుడు మరింత బెదిరిపోయి "క్షమించాలి. వాడే వ్రాసిపుంటాడు. భయపడి ఒప్పుకోవడం లేదు. నేను నెమ్మదిగా కనుక్కుంటాను లెండి" అన్నాడట.

ఇంగ్లీషులో కూడా ఇటు వంటిదే ఒక జోక్తోక్తి వున్నది: షేక్స్పియర్ ఏమి వ్రాశాడని ఒక విద్యార్థిని టీచరు అడిగితే "మంచి క్వొంచి క్వొటేషన్స్ వ్రాశా"డని సమాధానం చెప్పాడట.

కనీసం ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌కు సంబంధించినంతవరకు శ్రీ ధావన్ "విజ్ఞానం" పైన చెప్పిన వారికి తీసిపోదు. ఆయన మార్క్సిస్టుల పట్ల అభిమానంతో ప్రవర్తిస్తున్నారని, నక్సలైట్స్‌పై కఠిన చర్యలు తీసుకోవడం లేదని, కుమార అయనను పశ్చిమ బెంగాల్ నుంచి అదిలేధేశాలని కొత్త కాంగ్రెసు వారితో సహా వివిధ పక్షాలవారు కోరుతున్నారు. ఆరోపణల ఆధారంతో కాబోలు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ [illegible] ఆయన పేరు [illegible] ఉపయోగించినేమో!

హుబ్లీ డివిజన్‌లో రైల్వేల పురోగతి

ఇప్పటి వరకు ప్రకారం దక్షిణ మధ్య రైల్వేలోని పూనా–మిరాజ్ సెక్షన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చడం వచ్చే నవంబర్‌నాటికి పూర్తికాగలదు.

మొన్న హుబ్లీ డివిజన్‌లో రైల్వే అధికారులు పర్యటనకు తీసుకువెళ్లిన జర్నలిస్టుల బృందానికి ఈ విషయం తెలుపబడింది. ఈ బృందం ఆరు రోజులపాటు పర్యటించింది. ఈ బృందం ఏప్రిల్ 28వ తేదీ సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మే నాలుగవ తేదీన స్వస్థానానికి చేరుకొన్నది. వీరు వాస్కోడిగామాను కూడా సందర్శించారు. ఇది దక్షిణ మధ్య రైల్వేకు పశ్చిమనవున్న ఆఖరి పట్టణం. హంపీతో వాటు ఇతర ముఖ్య ప్రాంతాలను కూడా చూచారు.

మహారాష్ట్రలోని దక్షిణ ప్రాంతంతో ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య రాకపోకలకు పూనా–మిరాజ్, సాంగ్లి — మీరజ్ — కోల్హాపూర్ మీటర్‌గేజ్ సెక్షన్‌లు ముఖ్యమైన మార్గాలు. ఇవి 1883 89 సంవత్సరాల మధ్య నిర్మించబడ్డాయి.

పూనా — మిరాజ్ సెక్షన్‌ను మీటర్‌గేజి నుంచి బ్రాడ్‌గేజికి మార్చేపని 1964 లో ప్రారంభించబడింది. ఇందుకు రూ. 17 23 కోట్లు ఖర్చు కాగలదు. ఈ ప్రాంతంలో రకరకాల పరిశ్రమలు విపరీతంగా పెరిగిపోవడంవల్లను, తీవ్రంగా ముడి పదార్థాలు, వస్తువుల రవాణా అధికం కావడం వల్లను ఈ మార్గాన్ని మీటర్‌గేజి నుంచి బ్రాడ్‌గేజిగా మార్చవలసి వచ్చింది.

పూనాంగి: రాష్ట్రపతి నేవన్నమధ్య రైలు మార్గం కోసం కొండలను తొలచవలసివచ్చింది. ఇందు కోసం ఎత్తయిన వైడక్టులను నిర్మించవలసివచ్చింది. ప్రత్యేకంగా నాలుగు కొత్త సొరంగాలను త్రవ్వవలసివచ్చింది. వున్న సొరంగాన్ని వెడల్పు చేయవలసివచ్చింది. తుదకు ప్రమాణంలో జర్నలిస్టులు హుబ్లీలోని మీటర్‌గేజి వర్క్‌షాపును తిలకించారు.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ గుల్షన్‌రాయ్ జర్నలిస్టులకు వివిధ వర్క్‌షాపులను చూపించారు. అక్కడ మీటర్‌గేజి పెట్టెలను పూర్తిగా మరమ్మతు చేయడం మొదలుకొని రకరకాల పనులు జరుగుతున్నాయి.

హుబ్లీ వర్క్‌షాపులో రకరకాల యంత్ర సామగ్రి ఉత్పత్తి అవుతున్నదని శ్రీ రాయ్ చెప్పారు. ఈ వర్క్‌షాపులో నిర్మించబడిన కొత్త యంత్ర



పూనా–మిరాజ్ సెక్షన్‌లో చాలా పొడవైన వైడక్ట్. మధ్య స్తంభం ఎత్తు 119 అడుగులు

పరికరాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయవలసిందిగా జర్నలిస్టుల బృందంలో అందరికంటె వయోవృద్ధులైనవారిని శ్రీ రాయ్ కోరారు.

హుబ్లీ డివిజన్ దక్షిణ మధ్య రైల్వేలోని పెద్ద డివిజన్‌లో రెండవదని. దీనిలో మైసూర్‌కు చెందిన అనుజిల్లాలు, మహారాష్ట్రకు చెందిన అయిదుజిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు జిల్లాలు కేంద్ర పాలితమైన గోవా వున్నాయి. పూనా–మిరాజ్ సెక్షన్ ఈ డివిజన్‌లో మొట్టమొదటి బ్రాడ్‌గేజి సెక్షన్ కాగలదని ఆయన చెప్పారు.

కాకిరాయి ఎగుమతులు విపరీతంగా పెరిగినదృష్ట్యా గుంటూరు–హోస్పేట సెక్షన్‌ను కూడా బ్రాడ్‌గేజిగా మార్చాలని ఆయన సూచించారు. చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం పత్రికా రచయితల బృందం వెంట వున్నారు.

హుబ్లీలోని రైల్వే ఆసుపత్రి దేశంలో ప్రభుత్వ నిర్వహణలో వున్న మంచి ఆసుపత్రులలో ఒకటి అని చెప్పవచ్చు.

ఈ ఆసుపత్రిలో 118 పడకలు వున్నాయి. దీనిలో 18 ప్రత్యేక క్లినిక్‌లు వున్నాయి. 21 మంది స్టాఫ్ నర్సులున్నారు. ఒక ఆసుపత్రిలోని పిల్లల వార్డులోని గోడలపై జంతువుల బొమ్మలను చిత్రించిన తీరు జర్నలిస్టు ను బాగా ఆకర్షించింది. ఇందువల్ల ఇది ఆసుపత్రిగా కంటె పిల్లలకు ఆకర్షణీయమైన జంతు ప్రదర్శన శాలగా వారికి కనిపిస్తుంది. ఈ చిత్రాల వంక చూస్తూవుంటే పిల్లలకు తమ జబ్బు నయమయినసే అనిపిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులలోని పిల్లల వార్డు లన్నింటిలో ఈ ఎర్పాటు అనుసరణీయమైనది. డివిజనల్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ ఎమ్. వి. ఎస్. శర్మ బ్యూరికి చెందినవారు. ఆయన టిబిల్ ఎఫ్. ఆర్. సి. ఎస్. అయన టిబిలో ఎది సంవత్సరాలు పని చేశారు. ఈ ఆసుపత్రిలో శ్రీ శర్మ మాత్రమే కాక, ఇంకా చాలామంది తెలుగు బిడ్డలు డాక్టర్లు, నర్సులు వున్నారు.

హుబ్లీ రైల్వే ఆసుపత్రిలోని పిల్లల విభాగం

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 17—విజయవాడలో నేటి గరిష్ఠ–ఉష్ణోగ్రత 114.4 పారెన్‌హైట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లోని నేటి ఉష్ణోగ్రత 108

పడగాడ్పుల ఉధృతం

(1 వ పేజీ తరువాయి)

గ్రామంలో తిరిగి తిరిగివచ్చి భార్యను మంచి నీళ్ళ అడిగి బాగా అక్కడికక్కడే మరణించాడు. మరొక జంగం దేవర గ్రామంలో బుత్త కోసము అడుగుకొని వచ్చి మధిరలో మంచినీరు అడిగాడు. ఎండను యివ్వక పోవుటవల్ల అక్కడి కక్కడే మరణించాడు. మధిరలో మంచినీరులేక ప్రజలు నానాబాధలు పడుతున్నారు. పొడుగు గ్రామాలపై ఆధారపడి ఉన్న మధిరలో పొడుగు వాటికి మంచి నీరు యిచ్చే అవకాశము కూడా లేకుండా పోయినది.

మంగళగిరిలో ముగ్గురి దుర్మరణం

మంగళగిరి, మే 17— గత మూడు రోజులుగా ఇక్కడ తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. మొన్న ఒక మహిళ, నిన్న ఇద్దరు పిల్లలు వడదెబ్బకు మృతిచెందారు.

మహబూబాబాద్ తాలూకాలో పెద్ద అగ్ని ప్రమాదం: 100 ఇండ్లు పరశురామప్రీతి

వరంగల్, మే 17 — మహబూబాబాద్ తాలూకాలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో నేడు సంభవించిన అగ్నిప్రమాదంలో వంద ఇండ్లు పూర్తిగా తగులబడి పోయాయని వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ప్రాణనష్టం సంభవించిన వార్త లేమీ అందలేదు. ఆస్తిరూపాయల ఆస్తి నష్టమైనట్టు తెలుస్తున్నది.

"స్మారక స్టాంపుల తయారీలో రాజకీయ వత్తిడి లేదు"

రాజ్యసభలో కమ్యూనికేషన్లు స్టేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 17— ప్రముఖ వ్యక్తుల స్మారక తపాలా స్టాంపుల ప్రచురణ "రాజకీయ వత్తిడి"పై ఆధారపడివున్నదన్న ఆరోపణను కమ్యూనికేషన్లు శాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్ సింగ్ మొన్న రాజ్యసభలో నిరాకరించారు.

ప్రజలకు విశిష్ట సేవలొనర్చిన నాయకులను, వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారయినా నిమిత్తం లేకుండా గౌరవించడమే ప్రభుత్వ విధానమని మంత్రి షేర్ సింగ్ వివరించారు.

డాక్టర్ మనోహర్ లోహియా స్మారక స్టాంపును రూపొందిస్తారా? అన్న శ్రీ జి. మురహరి ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ తపాలా స్టాంపుల సలహాసంఘం వచ్చే సమావేశంలో ఈ విషయం పరిశీలిస్తారని మంత్రి చెప్పారు.

పాలపర్తి సర్పంచ్ తొలగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, మే 17—కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా పెదపాలపర్రు పంచాయతీ సర్పంచ్ శ్రీ బొప్పన నాగేశ్వరరావును ఆ పదవినుంచి తొలగించినట్టు అధికారయంత్రంగా తెలియవచ్చినది.

లేకుండా వారికి ఇవ్వదగిన స్థానాలు వారికి ఇచ్చినట్లయితే బాగుంటుంది. అసలు రాజాగారే రాజకీయాల నుంచి విరమించినట్లయితే తలలేని మొండెం మనకు అవసరం చేయలేదు. కాబట్టి నన్ను అడుగు, పట్టాభిగారిని ఒప్పించేభారంనాది" అని చెప్పాడు.

రమణయ్య నాయుడు గారి ప్రధాన సహచరుడైన మండలి రామస్వామి గారితో సంప్రదిస్తే వారు కూడా పద్దెనిమిది స్థానాలు యివ్వచ్చునని చెప్పారు. మేము సరేనంటూ పట్టాభిగారు ఈ సంభాషణ లను స్థిరపరచవలసి వుంటుందని చెప్పి అంగీకరించాము. రాజకీ రంగంలో నాకు సహచరులైన శ్రీయుతులు వీరపనేని గోపాలకృష్ణయ్య, పలపాని నాగభూషణం ప్రభృతులు మమ్ములను ప్రోత్సహించారు. చల్లపల్లి రాజా గారికి, నాకు సన్నిహితులైన గుడివాడ మునిసిపల్ చైర్మన్ తుమ్మల సీతారామబ్రహ్మం, ఎర్రగడ్డ నేనిరా కృష్ణయ్య గారలు కూడా ప్రోత్సహించారు. పట్టాభిగారు వార్తా నుంచి వచ్చిన తరువాత మా సంభాషణలను దూరంచి పని చాలాతొందర పడినట్టుగా భావించుకుని కృష్ణారావుగారు చెప్పినప్పటికి అంగీకరించలేదు. పట్టాభిగారు తాజా సంభాషణలు భగ్నం చేయవలసివచ్చిందని చెప్పారు. మట్టూరి కృష్ణారావుగారు దీనికి కట్టుబడి వుండవలసిన అభిప్రాయం వెలిబుచ్చారు. వీరిద్దరికి కాదనలేని స్థితిలో నేను, సూరయ్యగారు పట్టాభి

జీవనాదం

హైస్కూల్ హెడ్‌మాస్టర్ల వేతనాలు

జి. ఓ. 912 ఎడ్యుకేషన్ 27.4 1970 ప్రకారం హైస్కూలు ప్రధానోపాధ్యాయునికి రు 230–480 స్కేలును చూపారు. ఏడు సంవత్సరాలు రు 150–10–300 స్కేలులో పని చేసిన బి.ఇడి.ని మాత్రమే ఈ పదవిలోకి తీసికొంటారు. అట్టి ఉపాధ్యాయుడు అప్పటికి రు 250లు పేసికి పొందడం జరుగుతుంది. అటువంటికి అరంభవేతనం రు 230 అనడం హాస్యాస్పదం. అందుకే ప్రధానోపాధ్యాయుని స్కేలు రు 250–25–500 గా వుండవలం నమంజసం.

పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా రు 200–410 స్కేల్ చూపడం ముదావహం. ఈ విషయం కొఠారి పే స్కేళ్ళకు అనుగుణం. అదే న్యాయాన్ననుసరించి పోస్టుగ్రాడ్యుయేట్ హెడ్‌మాష్టర్లకు బాగా ప్రత్యేకమైన స్కేలు రు 300–600 లు ఇవ్వడం కనీస న్యాయం.

అలాకాకుండా సెకండరీ స్కేల్‌లో పనిచేసే గ్రాడ్యుయేట్ టీచర్లకు అదనంగా అయిదు ఇంక్రిమెంట్లు ఇచ్చినట్టే పోస్టుగ్రాడ్యుయేట్ హెడ్‌మాష్టర్లకు సయితం తమకు ఇచ్చిన స్కేలులో అయిదు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వడం కనీస ధర్మం.

లోయర్ గ్రేడు గుమాస్తా కంటె సెకండరీ గ్రేడ్ టీచర్లకు, అప్పర్ గ్రేడ్ గుమాస్తా కంటె బి. ఇడి. టీచర్లకు హెచ్చు జీతం ఇచ్చినట్టే గెజిటెడ్ హెడ్ మాష్టర్లకు బాగా తమ తోటి గెజిటెడ్ ఆఫీసర్ల కంటె హెచ్చు జీతం ఇవ్వడానికి అడులు రు. 375–750 స్కేలు ఇవ్వడం తగదు.

ప్రధానోపాధ్యాయుల ఎలవెన్సు విషయమై తదుపరి ప్రకటిస్తారన్నారు. 1958 మే రివిజన్‌లో ఈ ఎలవెన్సు ఎట్టి మార్పులు గురికాలేదు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని ఈ వర్గాయమైన 400 లోపు పిల్లలు వున్న స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులకు రు. 50 లు అంతకు మించిన పిల్లలు వున్న స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులకు రు. 70 లు ఎలవెన్సు నిర్ణయించి న్యాయాన్ని చేకూర్చవలెనని కోరుతున్నాను.

పాలడు భీమశంకరరావు,
సెక్రటరీ, గుంటూరుజిల్లా ప్రధానోపాధ్యాయులసంఘం.
పేరేచర్ల.

హైదరాబాద్‌లో రైల్వే ఉన్నతాధికారుల సమావేశం

హైదరాబాద్, మే 17— రైల్వే, పోలీస్, పోస్టు–టెలిగ్రాఫుల శాఖలకు చెందిన ఉన్నతాధికారుల సమావేశం హైదరాబాద్‌లో నిన్న జరిగింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ యం. టి. వీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రైల్వేలలో టెలిగ్రాఫ్, టెలిఫోన్ రాగి తీగల దొంగతనాన్ని, సిగ్నలింగ్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ సామగ్రి దొంగతనాన్ని గురించి, రైల్వే పోలీసులు అమర్చిన అలారం గొలుసు దుర్వినియోగం గురించి శ్రీ వీ వివరించారు. ఈ దొంగతనాలవలన కలుగుతున్న దుష్ఫలితాలు, గొలుసు అనవసరంగా లాగడంవలన ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బంది గురించి ఆయన వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే శాఖకి చెందిన శ్రీ విక్టర్ మాట్లాడుతూ, దొంగతనాలను అరికట్టడానికి రైల్వే పోలీసు, పి. అండ్ టి. శాఖల ఉన్నతాధికారుల సమష్టి కృషి అత్యవసరమని చెప్పారు.

రైల్వే ప్రొటెక్షన్ సిబ్బంది ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. దాస్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మా జయరాం, హోంశాఖ సహాయ కార్యదర్శి, టెలిగ్రాఫ్ శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సిక్కింలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు ప్రయత్నం

గ్యాంగ్‌టక్, మే 17— సిక్కింలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సిక్కిం స్టేట్ కాంగ్రెసు ఇతర రాజకీయ పక్షాలలో సంప్రతింపులు జరుపుతుంది.

ఈ విషయాన్ని కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్‌రాయ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ విషయంలో ఇతర పార్టీలతో చర్చలు జరపడానికి శ్రీ ప్రధాన్‌కు, శ్రీ షేరూరాయ్ అధికారమిచ్చినట్టు ఆయన తెలియజేశారు.

ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో సిక్కిం కాంగ్రెస్ నాల్గు స్థానాలు గెలుచుకున్నది.

హైదరాబాద్‌లోని అమెరికన్ సాంస్కృతిక కేంద్రంపై దాడి

హైదరాబాద్, మే 17— హైదరాబాద్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ అజీజ్ పాషా, హైదరాబాద్ యువజన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, మరి కొందరు నిన్న పోలీసులచే అరెస్టు చేయబడినారు.

మే 7 వ తేదీన అమెరికన్ సాంస్కృతిక కేంద్రం లైబ్రరీని ధ్వంసం చేసినారనే ఆరోపణపై ఈ అరెస్టులు జరిగాయి.

ముగ్గురు స్త్రీలతో పాటు అరెస్టు అయిన 7 గురిని తరువాత బెయిల్‌పై విడుదల చేశారు.

వీరు పోలీసుల నిషేధాజ్ఞలను ఈ నెల 7 వ తేదీన ధిక్కరించి, కంబోడియాలో అమెరికన్ దురాక్రమణకు వ్యతిరేకంగా ఆందోళన జరిపారని, అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలోనికి అక్రమంగా జొరబడి, పలు మిగతా సామగ్రిని ధ్వంసం చేసి, 8 మంది సిబ్బందిని విలువగల సామాను నష్టపరిచారనీ తోటి పాటు ఆరోపించారు.

సెంట్రల్

తెలంగాణా విద్యార్థి శ్రీ మల్లిఖార్జున్

హైదరాబాద్, మే 17— తెలంగాణ సంఘం అధ్యక్షుడు శ్రీ న 24 గంటలపాటు విడుదల చేశారు.

ఆయన సోదరి శ్రీమతి గ సందర్భంగా ఆయనను విడుదల గత సోమవారం శ్రీ మల్లిఖ్ మరణించింది

శ్రీ అచ్యుతప్పి

మద్రాసు మే 17 మీనన్ ఆస్పత్రి కార్యక్రమాలు

ముఖ్యమైన ఔషధాల ధరలపై కంట్రోల్

17 మందుల వెనుగణనీయంగా తగ్గిస్తూ కేంద్రం చే ఉత్తరువు జారీ

నిబంధనల నుంచి ఆయుర్వేద, సిద్ధయునాని, హోమియోపతి డ్రగ్స్ మినహాయింపు

న్యూఢిల్లీ, మే 16—

ముఖ్యమైన మందుల ధరలను తగ్గిస్తూ ఇటీవల చేసిన నిర్ణయాలను పొందుపరచి కేంద్ర ప్రభుత్వం నేడు మందుల ధరల కంట్రోల్ ఉత్తరువును జారీచేసింది.

అత్యవసర వస్తువుల చట్టం క్రింద నేటి నుంచి అమలులోకి రానున్న ఈ ఉత్తరువు ద్వారా 17 మందుల ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర ముఖ్యమైన మందులకు సంబంధించి కొన్ని నిబంధనలు రూపొందించారు.

అయితే ఈ కొత్త ఉత్తరువు ఆయుర్వేదిక్, సిద్ధయునాని హోమియోపతి మందులకు వర్తించదు.

ఒకసారి నిర్ణయించిన ధరలు ఏడాదివాటు అమలులో వుంటాయి. మధ్యలో వీటిని మార్చాలంటే ప్రభుత్వం అనుమతిని పొందాలి.

ఉత్తరువు ప్రకారం మందుల సీసాలపై వాటిధరలు ముద్రించాలి. దుకాణం దగ్గర కూడా ఈ ధరల పట్టీలు ప్రదర్శించాలి.

మందుల పరిశ్రమ ఒక క్రమపద్ధతిలో పెరగడానికి, విస్తారదాదుపుకి కొంత సహాయం చేయడానికి ఈ ఉత్తరువు దోహదం తుందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

అత్యవసర మందుల ఉత్పత్తిదారులు ఉత్తరువు అమలుపరిచడంలో తగిన సహకారమివ్వాలని ఆయన సూచించారు.

పరిశ్రమలో సంప్రతింపులకు ప్రభుత్వం సర్వదా సిద్ధమేనని ఆయన స్పష్టంచేశారు.

ఉత్తరువు ననుసరించి మందుల చిల్లర ధరలు క్రింద సూచించిన విధంగా లెక్కవేయాలి.

మామూలు మందుల విషయంలో ఫ్యాక్టరీ వద్ద ధరకు 75 శాతం, అదనంగాను ఎక్సయిజ్ సుంకం కలిపి చిల్లరధరగా నిర్ణయించవచ్చు.

ఉత్పత్తి అభివృద్ధి కార్యక్రమం క్రింద తయారైన మందులకు 100 శాతం చొప్పున పరిశోధన ఫలితంగా తయారైన మందులకు 150 శాతం చొప్పున ఫ్యాక్టరీ ధరకు అదనంగా కలిపి చిల్లర ధర నిర్ణయించవచ్చు. అయితే వాటి విషయంలో మూడు నుంచి అయిదు సంవత్సరాలలోపుగా ఈ అదనపు ధరను తగ్గించాలి.

ఉత్పత్తి ధరను, చిల్లర ధరను చూపుతూ పరిచయం చేసిన ధరల జాబితాను రెండు నెలలలోగా జారీచేయాలని ఉత్పత్తి దారులకు, దిగుమతి దారులకు, ఎంపిణీ దారులకు ఆదేశించారు.

అయితే ఉత్పత్తులు అధిక సంఖ్యలో వుండి, లెక్కలు తేల్చడం కష్టమైన సందర్భంలో ఈ గడువును నాలుగు నెలలుగా నిర్ణయిస్తారు.

సవరించిన ధరల జాబితాలను సమగ్ర గణాంకాలను ప్రభుత్వానికి తొమ్మిది వారాలలోగా సమర్పించాలని సూచించారు.

ఉత్పత్తిదారులు ధరలను సరిగా నిర్ణయించ లేదనుకున్న ఎక్కడో ప్రభుత్వం ఆ ధరను తిరిగి నిర్ణయిస్తుంది.

ఇవికాక, మిగిలిన 17 ప్రధానమైన మందుల ధరలను ప్రభుత్వం నిర్ణయించింది.

ఏమందుధర అయినా పెంచవలసుంటే ముందు ప్రభుత్వం అనుమతి పొందాలి.

"ఎస్సో" క్రూడ్ ఆయిల్ ధర తగ్గింపు

కేంద్ర మంత్రిత్వశాఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 16— దిగుమతి చేసుకొంటున్న క్రూడ్ ఆయిల్ ప్రస్తుత ధరను బ్యారెల్ ఒక్కంటికి 1-21 డాలర్ల నుంచి 1-23 డాలర్లకు తగింపవలసిందిగా

విదేశీ ఆయిల్ కంపెనీ "ఎస్సో"ను కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖ కోరినట్లు ఎస్సో వారాలవల్ల తెలుస్తున్నది

అక్కడ రకం క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేస్తున్న దృష్ట్యా ధర తగ్గించాలని కేంద్ర మంత్రిత్వ శాఖ సూచించింది.

ధర తగ్గింపును కోరడంలో సహేతుకత లేదని, గత సంవత్సరం ఏప్రిల్ నుంచి దిగుమతి తీసుకుపోతున్న క్రూడ్ ఆయిల్ వాణ్యం తెలుసునని, బొంబాయి ఫ్యాక్టరీలో కూడా ఎస్సో ప్రతినిధి

"ఫోర్జరీ ఉత్తరం"

ఎన్నికలచిహ్నం కేసులో కొత్త కాంగ్రెస్ డాక్యుమెంట్ గురించి పాతకాంగ్రెస్ న్యాయవాదివాదన

న్యూఢిల్లీ, మే 16— అవ్వటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం నుంచి వచ్చినట్లు చూపబడిన ఒక లేఖ నకలును ఎన్నికల చిహ్నం కేసులో డాక్యుమెంటుగా దాఖలు చేయగా అది ఫోర్జరీ ఉత్తరమని ప్రతిపక్ష కాంగ్రెస్ న్యాయవాది శ్రీ కె.సి. శర్మ ఎన్నికల కమిషనర్ ముందు వాదించారు.

నేడు విచారణ సందర్భంగా శ్రీ శర్మ ఈ నకలు అసలు లేఖను శ్రీ ఎస్.డి. శర్మకు చూపి ఆ లేఖ గురించి అడిగారు.

ఆ లేఖను తాను ఆఫీసులో తీసుకున్నట్లు శ్రీ ఎస్. డి. శర్మ చెప్పారు.

మరి ఆ లేఖ ఇప్పుడు మీ దగ్గర ఎలా వున్నది అని న్యాయవాది ప్రశ్నించగా, తాను నవంబర్ ఒకటవ తేదీన ఆకస్మికంగా రాజీనామా చేయవలసిన్నల్ల కొన్ని కాగితాలు తన దగ్గర వుండిపోయినట అయన చెప్పారు. కొన్ని కాగితాలు తాను ఆఫీసు నుంచి ఇంటికి తీసుకువెళుతూ వుండేవాడినని కూడా ఆయన చెప్పారు.

"ఈ లేఖ కార్బన్ కాపీయేగాని, అసలు లేఖకాదని, నేను అంటున్నాను." అని న్యాయవాది సూచించగా "ఏమో నేను చెప్పలేను. నేను నిపుణుడనుకాను" అని శ్రీ శర్మ అన్నాడు.

కలకత్తాలో పోలీసు బృందాలపై నక్సలైట్ దాడులు

ఏడుగురు పోలీసులకు గాయాలు

కలకత్తా, మే 16 సక్సెస్‌ఫుల్‌గా చెప్పబడుతున్న కొందరు యువకులు మధ్య కలకత్తాలోని పోలీస్ బృందాలపై దాడులు చేయగా మొత్తం ఏడుగురు పోలీసులకు గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

ఒక పోలీస్ అధికారిని, ముగ్గురు కానిస్టేబుల్స్‌ను ఆస్పత్రిలో చేర్చగా, మిగిలిన వారిని ప్రథమ చికిత్సానంతరం పంపివేశారు

పాక్ హైకమిషన్ అధికారిచే మహారాష్ట్ర సందర్శన

కేంద్రం ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, మే 16— మహారాష్ట్రలో మత కలహాలకు గురైన ప్రాంతాల సందర్శనకు అనుమతించవలసిందిగా పాకిస్తాన్ హైకమిషన్ భారత విదేశాంగ శాఖకు నేడు ఒక నోటీసు పంపించింది.

పాక్ హైకమిషనర్ లేదా మరొక అధికారి ఆ ప్రాంతాన్ని సందర్శించి, అస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలను తయారు చేయడానికి అనుమతించాలని కోరారు.

ఈ నోట్‌లో వాడిన పదజాలం ప్రచారానికి ఉద్దేశించినట్లు కన్పిస్తున్నదని, అంతే గాని పాక్ అధికారి సందర్శన వల్ల ప్రయోజనం వుండదని అధికారవర్గాలవారు అన్నారు.

పాకిస్తాన్ అభ్యర్థనను త్రోసిపుచ్చినట్లు తెలుస్తున్నది.

తంతి, తపాలా మండలి పునర్వ్యవస్థీకరణ

రైల్వే బోర్డు పద్ధతిలో జరగాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచన

న్యూఢిల్లీ, మే 16—

ప్రస్తుతం వున్న తంతి తపాలా మండలిని రైల్వే మండలి పద్ధతిలో పునర్వ్యవస్థీకరించాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించింది.

అదే విధంగా తంతి తపాలా శాఖను మంత్రిత్వ శాఖ స్థాయికి పెంచి, దానికి పోస్ట్ టెలి కమ్యూనికేషన్ శాఖగా నామకరణం చేయాలని కూడా సంఘం సూచించింది.

సంఘం చెయిర్మన్ శ్రీ కె. హనుమంతయ్య, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సమర్పించిన కొద్దినేటికే వెలువడిన సంఘం 19 వ నివేదికలో ఈ సూచనలు చేయబడినవి.

ఈ నివేదిక మొదట మాదలో తంతి తపాల శాఖ నిర్బంధిలో సేవాపరాయణతను, సహకార వైఖరిని పెంపొందించడం అనే సరమని శ్రీ హనుమంతయ్య పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తు ఈ శాఖ ప్రతిష్ఠ లోగడ వున్నట్లుగా లేదని, వుండవలసిన స్థాయిలో లేదని ఆయన అన్నారు.

నిర్బంధిలో "నిస్వార్థ సేవ" అన్నది ప్రధాన విశ్వాసం కావాలని ఆయన సూచించారు.

రాయపూర్‌లో వడగాలికి 18 మంది మృతి

రాయపూర్, మే 16 — నేడిక్కడ నిప్పులుచెరిగే వడగాడ్పులకు గురయి 18 మంది మరణించారు.

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 116 ఫారన్‌హీట్ డిగ్రీలు.

వైద్య శిక్షణాలయపు వద్ద పడివున్న రోగులను కిక్కిత్సచేస్తున్న డాక్టర్స్ రోగులను చల్లబరచే ఎర్పాటుచేస్తున్నారు.

అకాశవాణి సంగీత పోటీ

హైదరాబాద్, మే 17—యువ కళాకారులను ప్రోత్సహించడానికి ఆకాశవాణి సంగీతం పోటీలనిర్వహిస్తున్నది. ఈ పోటీ రెండు దశలుగా నిర్వహించబడుతుంది.

ప్రాథమికపోటీ ప్రతిఆకాశవాణికేంద్రం వద్ద జరుగుతుంది. ఫైనల్‌పోటీ ఢిల్లీ, మద్రాసులో జరుగుతాయి. ఢిల్లీలో హిందూస్థానీ, మద్రాసులో కర్నాటక సంగీత పోటీలు జరుగుతాయి.

16 నుంచి 24 సంవత్సరాల వయస్సు లోపున వున్నవారు ఈ పోటీలలో పాల్గొనవచ్చును.

గాత్ర సంగీతంలో, యంత్ర సంగీతంలో పోటీలు జరుగుతాయి.

జూలై 13 నుంచి 25 వరకు ప్రాథమిక పోటీలు జరుగుతాయి. ఈ పోటీలలో గెలుపొందినవారు ఫైనల్ పోటీలకు పంపబడతారు. గెలిచినవారికి బహుమతులయిస్తారు.

అప్లికేషనులు పంపడానికి చివరి తేదీ జూన్—15.

తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరుతూ పరస్కారబడుటకు సంబంధించిన నాలుగువేలమంది కార్మికులు 18వ తేదీనుంచి 48 గంటలపాటు సమ్మె చేస్తారు.

"విదేశీ సైన్యాలు వైదొలగాలి"

జకర్తా సభ విజ్ఞప్తి

జకర్తా, మే 17— కంబోడియా నుంచి అన్ని విదేశాల సైన్యాలను ఉపసంహరించాలని, యుద్ధ తర్యలను నిలిపివేయాలని అసియా, పసిఫిక్ రాజ్యాల మహాసభ నేడు కోరింది.

ఇండో-చైనా వివాదాన్ని పరిష్కరించడానికి దౌత్య సంబంధమైన ప్రచారాన్ని కొనసాగించాలని కూడా నిర్ణయించింది.

ఆ ప్రకటనలో ఏదేశాన్ని ఖండించలేదు. సమావేశానికి కమ్యూనిస్టులను తీసుకురావడానికి వీలుగా వారు ఆ విధంగా ఖండించడాన్ని మానుకున్నారు.

థాయ్ విదేశాంగ మంత్రి థనట్ ఖోమాన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తుది ప్రకటన విషయంలో ఏకాభిప్రాయం కుదిరినట్లు చెప్పాడు.

కంబోడియా కాటస్థ్యాన్ని, భౌగోళిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని కూడా అన్ని దేశాలు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

(1 వ పేజీ తరువాయి)

కొత్త పాట్లు అవతరించడం ఖాయం. ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

బొంబాయి మహాసభ తర్వాత అధికార కాంగ్రెసు నిర్వహించిన కృషి గురించి కమిటీ సమీక్షించింది.

దశసూత్ర కార్యక్రమాన్ని కు. వ. తప్పకుండా అమలు ఎరపడటంలో అధికార కాంగ్రెసు విఫలమైనట్టు కమిటీ అభిప్రాయపడింది.

ఒరిస్సా కాంగ్రెసు పార్టీని సంప్రతించకుండా జరిగిన కాంగ్రెసులో రహస్య తర్పుడు జరపడానికి ప్రయత్నాలు జరపడంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నియంత్రత ధోరణులు గర్హనీయమని తీర్మానం పేర్కొన్నది.

రాష్ట్ర సంఘంపై ప్రధాని తన విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు శ్రీమతి గాంధి నాయకత్వం పట్ల విశ్వాసంతో రాష్ట్రసంఘం వ్యవహరించజాలదని ఈ తీర్మానం స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

హైదరాబాద్, మే 17— ఈ నెల 18 వ తేదీని మీలాదినబి పండగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సెలవు దినంగా ప్రకటించారు

గూడూరు సమీపంలో రెండు కారు ప్రమాదాలు

తిరుపతి వెడుతున్న కారు లారీకిఢీకొనగా ముగ్గురి మృతి: మరొక దుర్ఘటనలో ఆరుగురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, మే 17—

ఇక్కడకు 14 మైళ్ళ దూరంలో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపై నిన్న సాయంత్రం తిరుపతి వెడుతున్న ఒక కారు, మద్రాసు నుంచి వస్తున్న ఒక లారీ డీకొనడంతో ముగ్గురు చనిపోయారు.

ఈ ప్రమాదం నాయుడుపేట సమీపంలో లెవెల్ క్రాసింగ్‌వద్ద జరిగింది.

ఈ ప్రమాదంలో చిన్నకారు డ్రైవర్ కె. రామస్వామి, విజయవాడలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న శ్రీ ఎస్. రామిరెడ్డి అక్కడికక్కడే మరణించారు.

అదే కారులోవున్న కామాక్షి అనే నాలుగు సంవత్సరాల బాలికను ఆస్పత్రిలో చేర్చిన తర్వాత మరణించింది.

ఆ బాలిక తండ్రి శ్రీ ఎం. కాళహస్తి గుడుపర్‌కు బలమైన గాయాలు తగిలాయి. ఆ పిల్ల తల్లి శ్రీమతి భువనేశ్వరికి, చెల్లెలు సుమతికి స్వల్ప గాయాలు తగిలాయి.

విజయవాడలో ఎలక్ట్రిక్ ఆపరేషన్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న బి. వెంకటరెడ్డికూడా గాయపడ్డారు. వీరందరూగూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ ప్రమాదంలో చిన్నకారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైనది. గాయపడిన వారిలో నెల్లూరుకు చెందిన శ్రీ సి.వి. ప్రభాకరరావు కూడా వున్నారు.

గూడూరు రూరల్ సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సూర్యరాజు ప్రమాదస్థలికి వెళ్ళి కేసు దర్యాప్తుచేస్తున్నారు.

గూడూరు సమీపంలో మరొక ప్రమాదం

నేటి ఉదయం గూడూరు సమీపంలో తెనాలి నుంచి తిరుపతి వెడుతున్న కారు చెట్టుకు ఢీకొనడంతో అందులోవున్న ఆరుగురికి తీవ్ర గాయాలు తగిలాయి.

ఆ కారులో పయనిస్తున్నవారిలో స్వర్ణాల తిరుపతి, ఆయన భార్య మూలమ్మ, ఆయన అన్న నాంబయ్య వున్నారు.

గోడ వార్తా పత్రికలకు దేశంలో గిరాకి

కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ పర్యాలు వెల్లడి

న్యూఢిల్లీ, మే 17— గోడ వార్తా పత్రికలకు దేశంలో మంచి గిరాకీ వుంది.

దేశంలోని అనేక ప్రాంతాల నుంచి గోడ వార్తాపత్రికల కాపీలు సప్లయి చేయమని కోరుతున్నట్లు కమ్యూనికేషన్, సమాచార మంత్రిత్వ శాఖ వర్గాలు తెలియచేశాయి

హైదరాబాద్‌లో నిషేధాజ్ఞలు పచ్చే 23 వరకు పొడిగింపు

హైదరాబాద్, మే 17— హైదరాబాద్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న నిషేధాజ్ఞలను వచ్చే 23 వ తేదీ అర్ధరాత్రివరకు పోలీసు కమిషనర్ పొడిగించినట్లు నేడిక్కడ ప్రకటించారు.

గ్రామ మునసబుల సెక్యూరిటీ డిపాజిట్: మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17— ఆంధ్రప్రదేశ్ గ్రామాధికారులు పటన్‌దార్లు సంఘం సహాయ కార్యదర్శి శ్రీ జి. యం వెంకట్రావు నేడు రెవిన్యూ శాఖ మంత్రిని కలుసుకొని గ్రామ మునసబుల సెక్యూరిటీ డిపాజిట్ తక్కువపరిచేవని వున్న నిబంధనను తొలగించవలసినదిగా కోరారు.

ఈ విజ్ఞప్తిని ఈ నెల 22 వ తేదీ నుంచి అమలులోనికి వస్తుంది.

ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

ప్రివీపర్సుల రద్దు బిల్లు లోకసభలో నేడే ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 17— ప్రివీపర్సుల రద్దు బిల్లును హోం మంత్రి శ్రీ చవాన్ రేపు లోకసభలో ప్రతిపాదిస్తారు.

మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దును ఉద్దేశించబడిన ఈ బిల్లు రాజ్యాంగంలోని 291, 362 ఆర్టికల్స్ లోలంబ్ ప్రధాన లక్ష్యంగా రూపొందింపబడింది.

కొత్త కాంగ్రెస్ సభ్యులకు రెండవసారి విప్ జారీ

న్యూఢిల్లీ, మే 17— రేపు లోకసభకు హాజరై, ప్రివీ పర్సుల బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా ఓటు చేయవలసిందిగా వ్యాపారపరమైన వ్యవహారాల మంత్రి, చీఫ్‌విప్ అయిన శ్రీ కె. రఘురామయ్య రెండవసారి అధికార కాంగ్రెస్ వార్తా సభ్యులకు విప్ జారీ చేశారు.

గత వారం ప్రారంభంలో మంత్రి ఒకసారి విప్ జారీచేశారు.

మే 18 వ తేదీన సభకు హాజరు కావలసిందని డి.ఎం.కె. ఆధిక్య కమ్యూనిస్టు పక్షాలు తమ తమ ఓట్ సభ్యులకు విప్‌లు జారీ చేశాయి.

బిల్లు ప్రవేశపెట్టే దశలో బిల్లుకు పూర్తి మద్దతు లభిస్తుందని అధికార వార్తా వర్గాల విశ్వాసంతో ఉన్నారు.

యూనివర్సిటీల, కాలేజీల నిర్వహణ సమస్యలు

పరిశీలనకు యు. జి. సి. చే రెండు కమిటీల నియామకం

న్యూఢిల్లీ, మే 17 — యూనివర్సిటీల కాలేజీల నిర్వహణకు సంబంధించిన సమస్యల పరిశీలనకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ రెండు కమిటీలను నియమించింది.

యూనివర్సిటీల నిర్వహణను సంబంధించిన కమిటీ యూనివర్సిటీల వ్యవస్థ, దాని విధులు, బాధ్యతలు, సిబ్బంది సర్వీసు పరిస్థితులు, నిర్వహణలో విద్యార్థుల పాల్గొనడంలోటి సమస్యలను పరిశీలిస్తుంది.

రెండవ కమిటీ యూనివర్సిటీలలో కాలేజీల సంబంధాలు, యూనివర్సిటీలకు కాలేజీల అనుబంధం, ఉపాధ్యాయుల ఎన్నిక, యూనివర్సిటీల ప్రాతినిధ్యం వంటి సమస్యలను పరిశీలిస్తుంది.

"సినిమా ఉద్యోగులకు కనీస జీతం అమలుపరచాలి"

ఉద్యోగుల కార్యాచరణ సమితి విజ్ఞప్తి

హైదరాబాద్, మే —17 సినిమా ఉద్యోగులకు పేరిన సంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసిన కనీస వేతనం —100 రూపాయలను వెంటనే అమలు పరచాలని, లేనిచో త్వరితగతిన తమకోర్కెలను సాధించుకొనడానికి కార్యక్రమం రూపొందించుకోవలసి వుంటుందని, హెచ్చరిస్తూ ఆంధ్రప్రదేశ్ సినిమా ఉద్యోగుల సంఘం కార్యాచరణ సమితి మొన్న ఒక ప్రకటన చేసింది

పేరొన్న ఎట్టణం సినిమా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ మిరాజ్ సూఫీ, నేడు సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుతం వున్న కనీస వేతనం 40రూపాయల నిష్పత్తిలో కొన్ని దిశాబ్దాల క్రితం చేయబడినదని ప్రస్తుత ధరలు దాన్ని మార్చ వలసియున్నదని పేర్కొన్నారు.

ఈవిషయాన్ని చర్చించడానికి మే 24 వ తేదీన హైదరాబాద్‌లో వివిధ సినిమా ఉద్యోగుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయబడింది.

హైదరాబాద్‌లో అమెరికా సాంస్కృతిక కేంద్రం మూసివేత

న్యూఢిల్లీ, మే 17— బెంగుళూరు, హైదరాబాద్, లక్నో, పాట్నా, తిరువేంద్రం నగరాలలోని అమెరికా సాంస్కృతిక కేంద్రాలు మూసివేయడం గురించి తమ కార్యక్రమాలను విరమిం

ఇంటర్ సమాచార కేంద్రాలైన

మొత్తం దేశంలో తాత్కాలికంగా రాష్ట్రపతి పరిపాలన

కల్లోలిత రాష్ట్రాలలో అధికారాలను సైనికులకు ఇవ్వాలని కరియప్ప సూచన

న్యూఢిల్లీ, మే 16—

దేశంలో తాత్కాలిక చర్యగా రాష్ట్రపతి పాలన విధించి, అరాచక శక్తుల ప్రాబల్యం ఎక్కువగా వున్న రాష్ట్రాలలో పరిపాలనను సైనిక వర్గాలకు అప్పగించాలని భారత మాజీ సేనాని జనరల్ కరియప్ప సూచించారు.

ఇక్కడ ప్రెస్ క్లబ్బు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, దేశం మొత్తం పరిపాలనను రాష్ట్ర పతి స్వీకరించడానికి ప్రస్తుత రాజ్యాంగంలో అవకాశం లేదు కనుక, దానిని రద్దుచేసి, కొత్త తాత్కాలిక రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు. ఈ మార్పన రాజ్యాంగాన్ని న్యాయశాస్త్ర నిపుణులతో సంప్రతించి రూపొందించవచ్చునని ఆయన విశదపరచారు.

దేశంలో మామూలు పరిస్థితులు ఏర్పడినవని, ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయగలదని రాష్ట్రపతి భావించినప్పుడు, అధికారాన్ని ప్రజా ప్రతినిధులకు అప్పగించవచ్చునని, వారు కొత్త రాజ్యాంగాన్ని పునర్నిర్మించగలరని ఆయన చెప్పారు.

అయితే, సైనికపాలనకు కాని, సైనిక తిరుగుబాటుకు కాని తాను వ్యతిరేకినని ఆయన వివరించారు.

ఇంతటి సువిశాలమైన దేశంలో త్రివిధ సాయుధ బలాలు స్వతంత్రంగా వున్న దేశంలో ఇది సాధ్యపడేదేనని ఆయన అన్నారు.

ఇంతేకాకుండా సైనికాధికారులు దేశాన్ని సక్రమంగా, సమర్థంగా పరిపాలించగలరని కూడా తాను భావించడం లేదని ఆయన అన్నారు.

యు. పి. లో అగ్నిప్రమాదాలు

45 మంది దుర్మరణం

లక్నో, మే 16— కడచిన నెలలో యు. పి. లో అగ్నిప్రమాదాలలో 45 మంది మరణించారు. 300 ఎకరాలు కూడా దగ్ధమయ్యాయి.

ఈ అగ్నిప్రమాదాలలో 75 లక్షలరూపాయల విలువగల అస్తి, ఆహారధాన్యాలు నష్టపడినవి.

బరోడా సమీపంలో రహదారిపై దోపిడీ

బరోడా, మే 16— ఎనిమిదవ నెంబరు జాతీయ రహదారిపైన ఒక చోట ఇంటిపోటు దొంగలు తుపాకి చూపి వాహనాలను దోచుకుంటున్న ఉదంతం తెలియవచ్చింది. ఈ ముఠాను పట్టుకోవడం కొసం రాత్రి వ్యాపిత అన్వేషణ జరపాలని ఆదేశించారు.

ఈ దొంగలముఠా గత రాత్రి సుమారు 20 వాహనాలను ఆపి గాలిలోకి తుపాకి కాల్పులు ద్వారా బెదిరించి డబ్బు, నగలు అపహరించారని బరూచ్ హోమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కొబర్‌సింగ్ ఉదవత్ చెప్పారు.

ప్రజారోగ్యశాఖ పనివారికి సవరింపబడిన జీతాలు

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

విజయవాడ, మే 16— ఆరోగ్య శాఖ, ఆరోగ్య శాఖకు చెందని సిబ్బందికి నెలకు 50 రూపాయలకు నిర్ణీత జీతాన్ని యిచ్చుటకు నేటి సాయంత్రం ఇక్కడి జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

జి.వో. నెంబరు 217, ప్రకారం 50 రూపాయలు నిర్ణీత జీతం మార్చి 19వ తేదీ నుంచి యివ్వాలని వర్క్‌ఛార్జిడ్ ఎస్టాబ్లిష్‌మెంటుకు ఏప్రిల్ 1వ తేదీవరకు యివ్వాలని తీర్మానించారు.

అన్ని శాఖలలో పనిచేసే మానియల్ సిబ్బందిని నాల్గవ తరగతికి చెందిన సిబ్బందిగా పరిగణించాలని తీర్మానించారు.

ప్రభుత్వం వద్దనుంచి అనుమతి లభించేలోపుగా ఒకాయి జీతాలను చెల్లించాలని తీర్మానించారు.

పనివారికి అధికంగా ఇచ్చే జీతాలలో సగం మునిసిపాలిటీకి ప్రభుత్వం గ్రాంటుగా మంజూరుచేయాలని తీర్మానించారు.

సమావేశానికి చెయిర్మన్ డాక్టర్ గద్దె పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

ఖమ్మంలో, మే 16—నేపాల్-భారత దేశాలమధ్య పత్రిక, రవాణా సమస్యలను ఉభయ దేశాలకు సంతృప్తికరంగా పరిష్కరించుకొనవచ్చునన్న విశ్వాసాన్ని నేపాల్ ప్రతినిధుల్యం ప్రకటించింది.

అమెరికా ఫిలిమ్‌కి ఉత్తమ చిత్రం బహుమతి

కాన్స్, మే 16— 23వకాన్స్ చిత్రోత్సవంలో అమెరికన్ చిత్రం "ఎం.ఎ.ఎస్. హెచ్." చిత్రానికి ఉత్తమ చిత్రం బహుమతి లభించినది.

ఈ చిత్రం డైరెక్టర్ శ్రీ రాబర్ట్ అల్టామన్.

కొత్త కాంగ్రెసుకు ఎం.పి.ల, ఎం. ఎల్. ఎ.ల సమర్థన

హెచ్చుగా వున్నట్లు ఎన్నికల చిహ్నం వివాదం విచారణలో శ్రీ ఎస్. డి. శర్మ వాదన

న్యూఢిల్లీ, మే 16—

అవిభాజ్య కాంగ్రెస్‌లోని 1683 ఎమ్.ఎల్.ఎ.లలోను 1275 మంది ప్రస్తుతం తమ పార్టీ తరపున వున్నారని అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌దయాళ్ శర్మ చెప్పారు.

లోకసభలో 221 మంది సభ్యులు తమకు మద్దతునిస్తూ వుండగా రాజ్యసభలో మార్చి 30 నాటికి తమ పార్టీ బలం 103 వున్నదని ఆయన చెప్పారు. లోకసభలో 63 మంది, రాజ్యసభలో 44 మంది మాత్రమే వారి పరాయించారని ఆయన అన్నారు.

ఎన్నికల చిహ్నం వివాదం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ ముందుపాత్రిం చెబుతూ, అధికార కాంగ్రెస్ న్యాయవాది శ్రీ కె. ఎల్. మిశ్రా ప్రశ్నలకు జవాబుగా ఆయన ఈ విషయాలు చెప్పారు.

శ్రీ మిశ్రా విచారణ పూర్తి అయిన తరువాత ప్రతిపక్ష కాంగ్రెస్ తరపు న్యాయవాది శ్రీ కె.సి. శర్మ క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభించారు.

ఎన్నికల చిహ్నం సమస్యపై నిర్ణయం చేయడానికి ఎన్నికల కమిషనర్‌కు అధికారం వున్నదా లేదా అన్న విషయం కూడా ఎన్నికల కమిషనర్ తేల్చవలసిన అంశాలలో ఒకటి.

ఎన్నికల కమిషన్ అధికారం విషయం కూడా శ్రీ సేన్ వర్మ చివర తమ తీర్పులోనే పేర్కొనవచ్చు.

తాను చెప్పిన అంశాలను ఆయా రాష్ట్ర అసెంబ్లీల సెక్రటేరియట్‌లలో తాను సేకరించినట్లు శర్మ తమ సాక్ష్యంలో చెప్పారు.

ఈ ప్రశ్నలు సంబంధం లేనివి కనుక మెజారిటీకి సంబంధించిన ప్రశ్నలు అడుగరాదని ప్రతిపక్ష కాంగ్రెస్ తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు.

ప్రశ్నోత్తరాలను రికార్డు చేయడానికి కమిషనర్ అనుమతినిచ్చారు. ప్రతిపక్ష కాంగ్రెస్ న్యాయవాది అభ్యంతరాలను కూడా రికార్డ్ చేయాలని ఆయన ఆదేశించారు.

పార్టీలో చీలిక అనంతరం జరిగిన ఉప ఎన్నికల గురించి జవాబు చెబుతూ 13 ఉప ఎన్నికలు జరిగాయి తమ పార్టీ తొమ్మిది స్థానాలను పోటీచేసి ఎనిమిది స్థానాలను గెలుచుకున్నదని ఆయన చెప్పారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నుంచి కూడా కొన్ని స్థానాలను తమపార్టీ గెలుచుకున్నదని, కొన్ని పందర్భాలలో పాత కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్స్ కోల్పోయారని ఆయన చెప్పారు.

పార్టీ ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి జారీచేసిన రిక్విజిషన్ నోటీస్ నకలును సమర్పించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ అనుమతించారు.

అయితే రిక్విజిషన్ సమావేశానికి ముందు శ్రీ సందా, మరి ముగ్గురు వ్రాసిన లేఖ నకలును దాఖలు చేయడానికి శ్రీ సేన్ వర్మ అనుమతించలేదు.

ఈజిప్ట్ డిస్ట్రాయర్ ముంచివేత

టెల్‌అవీవ్, మే 16—ఎర్రసముద్రంలో ఈజిప్టు డిస్ట్రాయర్ నొకను, రాకెట్ప్రయోగించే మరొక నొకను ఇజ్రాయెల్ విమానాలు ముంచివేసినవి

ఈజిప్ట్ డిస్ట్రాయర్ ముంచివేత

టెల్‌అవీవ్, మే 16—ఎర్రసముద్రంలో ఈజిప్టు డిస్ట్రాయర్ నొకను, రాకెట్ప్రయోగించే మరొక నొకను ఇజ్రాయెల్ విమానాలు ముంచివేసినవి

గుంటూరులో ఘోర అగ్నిప్రమాదం

80 ఇళ్ళు దగ్ధం: 2 లక్షల ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, మే 16—

నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 80 ఇళ్ళు పరిశురామప్రీతి అయినవి. నష్టం దాదాపు రెండు లక్షల రూపాయల మేరకు వుంటుందని అంచనా.

పొగ్నూరు రోడ్డు తూర్పు భాగం దాదాపు శ్మశానంగా కనిపిస్తున్నది. అగ్ని ప్రమాదంలో ఒక దాబా కొంత భాగం కూడా సర్వనాశనమయినది.

మూడు అగ్నిమా

డిస్ట్రిక్టు జడ్జి కోర్టు-గుంటూరులో

O. P. 160/66

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సైనారిజర్ కార్పొరేషన్ సెక్రటరీ శ్రీ రామకృష్ణారావుచే ప్రాతినిధ్యము పొందుము } పిటిషనర్

గారిశంకర్ గ్లాస్ సింగిల్ పేజ్ ప్రైవేటు లిమిటెడ్ చీరాల మరి ఇతరులు — రెస్పాండెంట్లు

పేరు ఎల్లికేషన్

పెర్మిట్లు

ఎ. భూమి మరియు భవనములు

చీరాల రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్టు, గుంటూరు జిల్లా చీరాల తాలూకా. చీరాల మునిసిపల్ హద్దులలో శాంతినగరు పంచాయితీలో వున్న ఎ 4.94 సెం. విస్తీర్ణంగా గల మొత్తంగా గల వున్న దిగువ హద్దులలో వున్న భూమి.

ఉత్తరం: గవిని వెంకటేశ్వర్లుకు సంబంధించిన భూమి.

దక్షిణం: 'పునిమన్యం' పేరుతోవున్న దేవాలయపు భూమి.

తూర్పు: మల్లంపల్లి మహాలక్ష్మికి సంబంధించిన భూమి.

పశ్చిమం: 'రంగర్ దొంగ' పేరుతోవున్న ప్రభుత్వ బంజరుభూమి. ఆస్థలము లోపున్న సు. 70,000-00లను భవనములతో సహా

వివరణ, ప్లాంటు, మెషినరీ:

1. ఇంపిరియల్ కైరీ హారిజాంటల్ డీసెల్ ఇంజన్ (సెకండ్‌హాండ్) (ఇంపోర్టెడ్) 28 H.P.—ఒకటి

2. లీక్ అండ్ ఎడిస్టర్ ఇంక్లినేటు ఉయితో పైరోమెటర్లు, కేజుల్ అసెంబ్లీతో 2 తెర్మాక్సులు — ఒక సెట్.

3. యం. యస్. చిమ్ని 30' × 3' డయా × 2' లాంగ్ డయా (టాప్) × 1/8" తిక్.

4. యం. యస్. టాంకు-ఫిక్సిడ్-4' డయా × 4' లాంగ్ 300 gha-cap—ఒకటి

5. 12 ఎన్వీయలింగ్ డాంకర్స్‌తో రిజిస్టర్డ్ పల్సేటు (7 టన్నుల కెపాసిటీ)

6. వాట్ బ్లోయింగ్ వాల్వ్ నెం. 252 చిమ్ని (2×1)—ఒక సెటు

7. వాట్ బ్లాస్ వాల్—275 చిమ్ని (4×1)—2 సెట్లు

8. వాట్ బాస్‌వాల్వ్ నెం. 270 చిమ్ని (3×1)—1 సెటు

9. వాట్ బ్లాస్ వాల్వ్ — వి. ఆర్. (6×1)—1 సెట్.

10. 6 టన్నుల సైయిన్ టంబ్లర్స్ యొక్క వాట్ బ్లాస్ వాల్వ్ 8 పీసెస్.

11. పిడిభాగాలతో వి. ఆర్. హాంటి యొక్క మెషిన్ వాల్వ్—1 సెట్.

12. 6 టన్నుల ఫ్లాట్‌కు గేజ్—6.

13. పిడిభాగాలతో 16టన్నుల టింక్చర్ మెషిన్ వాల్వ్—1 సెట్.

14. పిడిభాగాలతో 16 టన్నుల టింక్చర్ మెషిన్ వాల్—1 సెట్.

15. పిడిభాగాలతో 14½ టన్నుల వాటర్ మెషిన్ వాల్వ్—1 సెట్.

16. కంటోనెంట్స్‌తో హ్యాప్టి పింగిస్ వాల్వ్ నెమ్ ఆటోమెటిక్ మెషిన్ (ఫిట్టర్ కంప్లీట్)—ఒకటి.

17. హెచ్చాల్ అండ్ పిల్లట్ లాంప్‌తో 1.5 కి. వా. హీటింగ్ ఎలిమెంట్‌తో ఫిట్ చేయబడిన 10/15 గాలన్ల కెపాసిటి గల అటమ్ ప్రిహీటర్—1 సెట్.

18. 5 లైన్ చిమ్ని (2×1) వాట్ వాల్వ్ - ఒక సెట్టు

19. గ్రాన్యులేషన్ మాక్సులతో 3½ టా. అర్బాగానికి మెషిన్ వాల్వ్—ఒక సెట్

20. గ్రాన్యులేషన్ మాక్సులు మరియు పరికరాలతో 4 టా. మెడిసినల్ కంప్లీట్ మెషిన్ వాల్వ్ - ఒక సెట్.

21. రెండు 25 mm pp రోల్సుతో 8 టా. టింక్చర్ నెట్ మెషిన్ వాల్వ్—ఒక సెట్

22. 10 HP ఎల్క్ట్రిక్ స్టార్టర్ —ఒకటి

23. మెమ్ ఆటోమెటిక్ మెషిన్‌ల ఎయిర్ బాల్యూటు—3 పీసెస్

24. నెం 0. బర్నర్‌టు స్లైగిబుల్ ఆయిల్ పైపు - ఒకటి

25. నెం.1 బర్నర్‌టు స్లైగిబుల్ బ్యాలు—2

26. 6 టా. స్లైయిన్ టంబ్లర్స్‌తో వాట్ వాల్వ్ . 6 పీసెస్

27. 4 టా. స్లైయిన్ గ్లాసు వాట్ వాల్వ్ . 10

28. బ్యాక్‌స్టిక్షన్ మెషిన్ వాల్వ్—1 సెట్.

29. 24 టా. [illegible] వాల్వ్—1 సెట్.

30. 1/2 గాలన్ [illegible] వాల్వ్—2

31. హెచ్చాలు 10 H. P. వా (టాటా 500 లీటర్) [illegible] కంప్రెస్డ్ [illegible] ఆయిల్ [illegible] మోటారు [illegible] వాల్వు—1

32. [illegible] పీలు 3 [illegible]

33. ప్లాంటు [illegible] ఆయిల్ [illegible] మోటారు [illegible] వాల్వు—1

34. [illegible]

ప్రపంచ సుందరిగా ఫిలిప్పీన్స్ యువతి

లిస్బాన్, మే 17 — ఇక్కడ జరిగిన పోటీలలో 1970 సంవత్సరానికి ఫిలిప్పీన్స్ యువతి మిస్ అరోరా పిజానో ప్రపంచ సుందరిగా ఎన్నికయింది.

గత మూడేళ్ళలోను ప్రపంచ సుందరిగా ఎన్నికైన రెండవ ఫిలిప్పీన్స్ యువతి పిజానో.

47 దేశాల నుంచి 47 మంది పాల్గొన్న ఈ పోటీలో భారత సుందరి మెమీపై నత్స వరకు వచ్చింది.

1970 లో మీ అదృష్టం

ఏదైన ఒక పుష్పం పేరుమీద మీ చిరు నామాయుక్తు వ్రాసిన ఒక పోస్టు కార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీ, సంతానం, వివాహం, పొల్యం, మొదలైన వివరములు, దుష్టగ్రహ పీడితులకు శాంతి విధానములతో పాటు రు. 1-25 పైసలకు పంపగలము. పోస్టేజి అవసరం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTISHI AJVI
P B 86, JULLUNDUR CITY

వర్గీకృత ప్రకటన

పేరు మార్పు

ఒంగోలు తాలూ. మార్కాపురం గ్రామం కాపురస్తులైన కీ॥శే॥ నలిబోయిన కాశయ్య కుమార్తె నలిబోయిన ఎజ్జమ్మ, నట్ పోస్టు మాస్టరు, వాయిలపాడు అను నేను నా పేరును నలిబోయిన శ్రీనివాసమూర్తిగా మార్చుకొనినని యింటిమూలముగా తెలుపుకొనుచున్నాను. యస్. ఎజ్జమ్మ.

35. 2 HP మోటారుతో సి. ఐ. సెంట్రిఫ్యూగల్ ఎయిర్ బ్లోయర్—1 పిడి భాగాలతో వాల్వెండ్ ఆయిల్ బర్నర్ నెం. 1

36. పిడి భాగాలతో వాల్వెండ్ ఆయిల్ బర్నర్ నెం. 2, 3 H P మోటారు స్టార్టరుతో సి. ఐ. సెంట్రిఫ్యూగల్ బ్లోయర్—ఒకటి.

37. విండ్- హెడ్.1 (టాలీకు)

38. వాట్‌వాల్వ్ పాంటతో ఫ్యాక్ ఫ్లవర్

39. పిస్టన్ టైపు డబుల్ హెడెడ్ బాటిల్ బ్లోయింగ్ మెషిన్ — ఒకటి

40. బాలన్స్ - 10 కిలో—ఒకటి

41. H. P బాచ్ మిక్సర్ (సన్న కాంక్రీట్ మిక్సర్) ఒకటి

42. పిటింగ్స్‌తో (1000W) హీటింగ్ ఎలిమెంట్స్ — 14

43. సాకెట్‌తో క్రాంప్టన్ 1½ H P మోటారు 940 RPM — 1 సెట్

44. H. O. నెమ్ ఆటోమాటిక్ బాటిల్ పేకింగ్ మెషిన్ -2.

45. టిల్టు డ్రిమెన్ కట్టర్స్ అండ్ 30" × 1½' గ్రైండర్లు - ఒక్కొక్కటి 4

46. ఎన్నుయిలింగ్ లెహర్ 31' లాంగ్ ఒకటి.

47. డబుల్‌పీల్ బాలో (సింప్లెక్స్)—4'

48. పాటిఫారం ట్రాలీ 600 పా. కెపా. (సింప్లెక్స్)—1.

49. 30 కప్పెలతో రీమెల్టింగ్ మెషిన్ -1.

50. పిట్టింగ్స్‌లో ట్రాలీలు—11.

51. బ్రాకింగ్ మెషిన్ - ఒకటి

52. పిట్టింగ్స్‌తో ట్రాలీలు - 15

53. ఫ్లీ బాక్ - 1

54. వాల్‌సీల్ LAP ఆయిల్ బర్నర్ నెం. 2 రిక్యులేటెడ్ సైకిల్ సైజు—1.

55. 11 నెం. 1 క్వారర్ (2పెస్) ఆయిల్ అండ్ ఎయిర్‌వాల్వులతో 4 2") స్టెడిబుల్ ఆయిల్ పైపులతో సహా - ఒక సెట్

56. - డిటో - డిటో - నెం. 0'-1

57. పర్నేసుకు బోయిలర్‌తో 7.5 H.P మోటారు -

58. ఎయిర్ కంప్రెసర్ 'హర్కెలిస్' టాంకు 450పా. ప్రెషర్ 2 H.P మోటారు (క్రాంప్టన్స్)

59. మెషిన్ బోల్డ్-5 గ్రైండ్‌వాటర్—ఎనిలో—1 సెట్

60. సర్క్యులర్ సా-1.'-6

61. డి. ఇ. స్పానర్ బోలెండ్—1

62. సైడ్ స్పానర్—10"-1

63. ఫ్యూజ్ మరియు న్యూట్రల్‌లింక్‌తో B × 3727 A-100 amps. టిపిక్ బోల్ అండ్ నెట్ 1/c స్పీడ్—2

64. 24 టా. కెపెడియన్ మేనుకిక్ బాటిల్స్ వాష్—1

65. [illegible] నుంచి 4 టా. రింగ్ వాలా బోల్డ్—1

మీరు రు. 60,000లు

అమ్మకపు తేదీ: 24-6 1970

(సం) టి. వి. సుబ్బయ్య
పిటిషనర్ అడ్వకేటు.

హైదరాబాద్‌లో రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్

ఈజిప్టు నౌకాదళంపై ఇజ్రాయెల్ జెట్ దాడి

సూయెజ్ కాల్వ పొడవునా జరిగిన సంఘర్షణలలో ఏడు మిగ్‌ల కూల్చివేత

కయిరో, మే 17—

ఇజ్రాయెల్ ఫాంటమ్ జెట్ విమానాలు గత రాత్రి ఎర్ర సముద్రంలో ఈజిప్షియన్ నౌకాదళంపై దాడి జరిపినట్టు నేటి ఉదయం సైనిక ప్రతినిధి ప్రకటించారు.

ఈజిప్టు-సూడాన్ సరిహద్దు సమీపంలోని బోర్షిన్ వద్ద భారత కాలమానం ప్రకారం ఉన్న రాత్రి 7.30 గంటలకు ఈ దాడి జరిగింది.

ఈజిప్టు డిస్ట్రాయర్ నౌకను ముంచివేసినట్టు ఇజ్రాయెల్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి అరబ్ రిపబ్లిక్ సైనిక ప్రతినిధి నిరాకరించారు.

ఎర్రసముద్రం తీరంలోని సినాయ్‌కి 450 కిలోమీటర్ల దూరంలోగల రాస్-బనాస్ ఈజిప్షియన్ నౌకా స్థావరంపై తమ విమానాలు దాడి చేసినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి చెప్పారు.

దీనితో ఎత్తైన అసియా సంక్షోభంలో కొత్త ఎరిణామం ప్రారంభమైనది.

ఏడు మిగ్ విమానాల కూల్చివేత

సూయెజ్ కాల్వ పొడవునా ఇజ్రాయెల్-ఈజిప్టు సేనల మధ్య జరిగిన సంఘర్షణలలో ఏడు మిగ్ విమానాలను ఇజ్రాయెల్ కూల్చివేసింది.

ఇజ్రాయెల్ ముంచివేసిన డిస్ట్రాయర్ బ్రిటన్‌లో నిర్మింపబడినదని ఇజిప్టులో సైనిక ప్రతినిధి చెప్పారు.

సూయెజ్ కాల్వ పొడవునా ఇజ్రాయెల్ స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతీకార చర్యగా వారి నౌకాస్థావరంపై ఇజ్రాయెల్ దాడిచేసింది.

ఇరాన్ సరిహద్దులో సంఘర్షణలు

ఉత్తర జోర్డాన్‌లో గత రాత్రి రెండు గ్రామాలపై ఇజ్రాయెల్ దళాలు దాడి చేయగా ఒక స్త్రీ మరణించింది, మరొక పుడుపుడు గాయపడ్డాడు.

పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు సమితి కృషి

న్యూయార్క్, మే 17— సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ పశ్చిమ ఆసియాలో శాంతి సాధన కృషిని తిరిగి ప్రారంభించగలరని, వచ్చే నెలలో పశ్చిమ ఆసియా వెళ్ళవలసిందిగా గున్నర్ జారింగ్‌కు ఉ థాంట్ ఆదేశించగలరని అనుకొంటున్నారు.

నాల్గు అగ్రరాజ్యాల మధ్య ఒక ఒప్పందం కుదరడానికి ముందు గానే జారింగ్‌ను పశ్చిమ ఆసియా పంపగలరని అనుకుంటున్నారు.

అస్సాం, నిషా ప్రాంతాలలో వరదల బీభత్సం

షిల్లాంగ్, మే 16— ఎగువ అస్సాంలోని బ్రహ్మపుత్రకు, నీషాప్రాంతంలోని లోహిత, దిగారు నదులకు అధిక వర్షాల కారణంగా వరదలు వచ్చాయి. పెక్కు ప్రాంతాలు జలమయమైనాయి.

లోహిత, దిగారు నదులకు వరదల మూలంగా పాడియా-తేజ్, బొఖాన్‌ల మధ్యగల రోడ్లు నీట మునిగిపోయి, రాకపోకలకు అంతరాయం కలిగింది. తేజ్, సోనాపురాల మధ్య కూడా రవాణా, వార్తా సంబంధాలు బంద్ అయ్యాయి.

తేజ్ కోఆపరేటివ్‌స్టోర్‌కు చెందిన మొత్తం ధాన్యం విత్తులు వరదిపాలైనాయి.

లోకసభలో సభ్యుల హాస్యోక్తులు

న్యూఢిల్లీ, మే 17 — లోకసభలో మొన్నటివరకు తీరాలుపొరంభమైనప్పుడు సభ్యుల మధ్య హాస్యపూర్వకంగా వాగ్వివాదం జరుగుతుండగా స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ఇలా హెచ్చరించారు:

"పార్లమెంట్ ఒక "వన్య మృగాలాలో" కాదు. ఇక్కడి మన మందరం పెద్ద మనుష్యులం".

ఒరిస్సా, తమిళ ప్రాంతాలకుచెందిన సభ్యులు తమ రాష్ట్రాలలో వన్యమృగ సంపద హెచ్చుగా వున్నదనిచెప్పి, వాటిని కాపాడడానికి నేషనల్ పార్కులను, వన్యమృగ రక్షిణ కేంద్రాలను నెలకొల్పాలని కోరారు.

స్పీకర్ ఒక సమయంలో ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. లక్కప్పను అసభ్యపదజాలం వాడవద్దని కోరగా, అది కాక కాంగ్రెసు సభ్యుడు శ్రీ చింతామణి పాణిగ్రాహి ప్రశ్నలు వేయడంలో "అతి సాహసాన్ని" చూపే సభ్యులకు మాత్రమే అవకాశమిస్తారా లేక ఇతరులను కూడా అనుమతిస్తారా అని స్పీకర్‌ను ప్రశ్నించారు.

అంతట శ్రీ కె. ఎం. దిస్పాన్ ఇలా ఎదురు ప్రశ్న వేశారు.

"ఇది చాల తీవ్రమైన ఆరోపణ. శ్రీ లక్కప్ప వంటి సరళజీవిని ఎవరైనా "అతిసాహసి"గా చిత్రీకరించగలరా?

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రామ్‌సేవక్ యాదవ్ తోడ్పడుతూ కొని ఇలా అన్నారు:

"నిజమే. శ్రీ లక్కప్పగారిలో అతి సాహసం పెల్లివిడుస్తున్నది. కాని మీరు (శ్రీ పాణిగ్రాహి) మచ్చికచేసిన స్థితిలో వున్నారు."

క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ ట్రైనింగ్

మినిస్టరీ ఆఫ్ లేబర్, ఎంప్లాయిమెంటు అండ్ రిహాబిలిటేషన్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రైనింగ్)చే స్థాపించబడిన సెంట్రల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూషన్స్ అయిన (1) కలకత్తా (2) బొంబాయి (3) మద్రాసు (4) కాన్పూరు (5) హైదరాబాద్ మరియు (6) లూధియానా మరియు శ్రీల క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్‌పై కర్జన్ రోడ్, న్యూఢిల్లీలో క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సుయొక్క తదుపరి సెషన్ 1-8-1970 నుండి ప్రారంభమగును.

దిగువ తెలియపర్చబడిన వివిధ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో దిగువ తెలియపర్చబడిన ట్రేడ్‌లలో ట్రైనింగ్ ఇవ్వబడును.

i. సి. టి. ఐ. కలకత్తా: 1. కమ్మరం 2. డ్రాప్స్‌మన్ (మెకా) 3. డ్రాఫ్ట్‌మన్ (సివిల్) 4. ఎలక్ట్రీషియన్ 5. ఫిట్టర్. 6. గ్రైండర్ 7. మెషినిస్టు 8. ఇన్‌స్ట్రుమెంటు (మెకా) 9. మెకానిక్ మోటారు 10. మౌల్డరు 11. షీట్ మెటల్ వర్కర్. 12. టర్నర్ 13. వెల్డర్ 14. కార్పెంటర్ 15. పాట్రన్ మేకర్ మరియు 16. మెకానిక్ రిఫ్రిజిరేషన్.

ii. సి. టి. ఐ. బొంబాయి: 1. కార్పెంటర్ 2. డ్రాప్స్‌మన్ (మెకా) 3. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) 4. ఎలక్ట్రీషియన్ 5. ఎలక్ట్రానిక్స్ 6. ఫిట్టర్ 7. గ్రైండర్ 8. ఇన్‌స్ట్రుమెంటు (మెకా) 9. మెకానిస్టు 10. మోటార్ మెకానిక్ 11. టర్నర్ 12. టూల్ అండ్ డై మేకర్. 13. వెల్డర్ (గాస్ అండ్ ఎలక్ట్రిక్) 14. మెకానిక్ రేడియో అండ్ టెలివిజన్.

iii. సి.టి.ఐ. కాన్పూర్: 1. కటింగ్ అండ్ టైలరింగ్ 2. ఎలక్ట్రీషియన్ 3. ఫిట్టర్ 4. మెకానిస్టు 5. మోటారు మెకానిక్ 6. టర్నర్ 7. వెల్డర్(గాస్ అండ్ ఎలక్ట్రిక్) 8. ఫ్యాన్సీ అండ్ పర్నిషింగ్ ఫాబ్రిక్స్ వీవింగ్ 9. వైర్‌మన్.

IV. సి టి. ఐ. మద్రాసు: 1 ఎలక్ట్రీషియన్. 2. ఫిట్టర్ 3. మెకానిస్టు, 4. మౌల్డరు, 5. టర్నర్, 6. వెల్డర్, 7. షీట్ మెటల్ వర్కరు. 8. పాట్రన్ మేకర్. 9. మెకానిక్ డీసెల్ (ఐ. సి. ఐ). 10. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్.

V సి. టి. ఐ. లూధియానా: 1 ఎలక్ట్రీషియన్. 2. ఫిటర్. 3. మెషినిస్టు, 4. మౌల్డరు, 5. టర్నర్, 6. వెల్డరు. 7. షీట్ మెటల్ వర్కరు. 8. మెకానిక్ ట్రాక్టరు.

VI సి. టి. ఐ. హైదరాబాద్: 1 ఎలక్ట్రీషియన్. 2. ఫిట్టర్. 3. వైర్‌మన్. 4. మెకానిస్. 5. టర్నర్.

VII సి. టి. ఐ. కర్జన్‌రోడ్, న్యూఢిల్లీ: 1. కటింగ్ అండ్ టైలరింగ్. 2. ఎంబాయిడరీ అండ్ వీడిల్ వర్కు.

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ తప్ప మిగతావాటికి ట్రైనింగ్ కాలము ఒక సంవత్సరము. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ట్రైనింగ్ కాలము 2 సం॥లు. విజయము పొందిన ట్రైనింగ్ పొందువారికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ట్రైనింగ్ ఇన్ ఒకేషనల్ ట్రేడ్స్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్టరీ ఆఫ్ లేబర్, ఎంప్లాయిమెంటు రిహాబిలిటేషన్ వారిచే వృత్తి సర్టిఫికేట్‌లు ప్రదానము చేయబడును.

కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వివిధ అప్రెంటిసెస్ యాక్టుకింద అప్రెంటిసెస్ ట్రైనింగ్ కొరకు క్రాఫ్ట్‌మన్, ఇన్‌స్ట్రక్టర్స్‌గా ట్రైనింగ్ చేయుటకు ఏర్పాటు చేయబడిన ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ / సెంటర్లలో అభ్యర్థులు క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లుగా విద్యామికమునకు అర్హులు.

మెట్రిక్యులేట్సు అయి ఇంజనీరింగ్‌లో రిజిస్టరయిన డిప్లొమా గ్రేడ్‌లో సర్టిఫికేట్ మరియు వ్యవధెనుభవము కలిగిన అభ్యర్థులు [illegible] భాస్తు చేయాలి. వారు ప్రవేశమునకు, పూర్తి చేసిన దరఖాస్తు కేటల్ అటెస్టెడ్ కాపీలు ఎక్కడ ప్రవేశము కోరుచున్నారో ఆ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇన్‌స్ట్రక్టర్సు ప్రిన్సిపాల్‌గార్కి ఎంపాలి

ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు ఫారములు స్టాంపు అంటించని, 28 సెం.మీ × 10 సెం.మీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్‌కు సంబంధించి

సెంట్రల్ ట్రైనింగ్ ఇన్‌స్టిటూ కోరు శ్రీ అభ్యర్థులు దరఖాస్తు ఫారం ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎడెన్ ఇన్‌స్ట్రక్టర్సు భాస్తు చేయాలి.

ప్రవేశము కొరకు దరఖాస్తు తేదీ — 10-6-1970

ఇండో-చైనా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం

తిరిగి పనిచేయడానికిగల అవకాశాల పరిశీలనకు జకర్తా సభలో సంఘం ఏర్పాటు

కంబోడియాకు ఆర్థిక సహాయం విషయంలో విభేదాలు

జకార్తా, మే 17—

ఇండో-చైనాలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం తిరిగి పనిచేయడానికిగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం మలేసియా, సింగపూర్, జపాన్‌లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఇక్కడి ప్రారంభమైన ఆసియా, పసిఫిక్ రాజ్యాల మహాసభలో ఫిలిప్పీన్ విదేశాంగ మంత్రి కార్లోస్‌పి. రోములో ఈ ప్రతిపాదన చేశారు.

జనీవా మహాసభ సహాధ్యక్షులలో ఒకటైన సోవియెట్ యూనియన్‌తో ముందుగా ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి చర్చలు జరుపుతారు.

ఆ తర్వాత అవసరమైతే సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ అనుమతితో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో సభ్యులైన ఇండియా, పోలెండ్, కెనడాలతో సంప్రతింపులు జరుపుతారు.

సభ్యుల మధ్య విభేదాలు

ఆసియా, పసిఫిక్ దేశాల మహాసభలో హాజరైన అమెరికాను దలపరచే దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియాలకు మద్దతుగాన్ని అవలంబిస్తున్న ఫిలిప్పీన్స్ సింగపూర్, ఇండోనేసియా, మలేసియాలకు మధ్య విభేదాలు పొడచూపాయి.

తమకు అయుధ సహాయం కావాలని కంబోడియా చేసిన విజ్ఞప్తిని ఫిలిప్పీన్సు, ఇండోనేసియా, సింగపూర్, మలేసియా, జపాన్‌లు తీవ్రంగా వ్యతిరేకించాయి.

కంబోడియాలో దురాక్రమణ జరిగినట్టు మహాసభ సంయుక్త ప్రకటనలో పేర్కొనాలా లేదా అన్న విషయంలో కూడా విభేదాలు ఏర్పడినవి.

కంబోడియా నుంచి వియత్నాం కమ్యూనిస్టులు ఉపసంహరించుకోవాలని, కంబోడియా కోరిన అయుధ సహాయం అందజేయాలని దక్షిణ వియత్నాం కోరింది.

కంబోడియా సమస్యపై విస్తృత సమావేశం జరగాలని ఈ మహాసభ కోరవచ్చునని అనుకొంటున్నారు.

ప్రాదా నిశిత విమర్శ

జకార్తాలో జరుగుతున్న ఆసియన్ పసిఫిక్ రాజ్యాల సమావేశంలో వాల్గొంటున్న జపాన్, ఇండోనేసియాలకు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక నిన్న విశదంగా విమర్శించింది.

కాంపాంగ్‌చామ్ వద్ద భీషణ సమరం

నామ్‌పెన్, మే 17 — విజయాంగ్ గెరిల్లాలు నిన్న దాడి చేసిన కాంపాంగ్ చామ్‌పై భీషణ సమరం కొనసాగుతున్నది. ఆ నగరాన్ని నామ్‌పెన్‌లో కలిపే ప్రధాన రహదారి మార్గాన్ని కత్తిరించ జేశారు.

ఆ నగరంలో చెదురుమదురు కంబోడియా సైన్యానికి పెద్ద నష్టం వాటిల్లినట్టు తెలుస్తున్నది. అక్కడ 1500 మంది కంబోడియా సైనికులు వున్నారు.

ఆ నగరం చుట్టు ప్రక్కల గల ఏడు విజయాంగ్ స్థావరాలపై కంబోడియా యుద్ధ విమానాలు అగ్నివర్షం కురిపించాయి.

కాంపాంగ్ చామ్ మీద ఎడతెగని ఒత్తిడైన నామ్‌పెన్‌కు 78 మైళ్ళ దూరంలో వుంది. ఈ పరిస్థితి రెండు వైపుల కొన్ని వందల మైళ్ళ మేరకు ప్రస్తుతం గందరగోళానికి దారితీసింది.

అదృశ్యులైన జర్నలిస్టులు నాంపెన్ తిరిగి రాక

కాంపాంగ్ చామ్ వద్ద పోరాటం జరుగుతున్న సమయం 18 జర్నలిస్టులు జాడ తెలియలేదు వారిని విజయాంగ్ గెరిల్లాలు పైకి దేసినట్టు కంబోడియా అధికారులు పేర్కొన్నారు.

కాని, వారు గత రాత్రి తిరిగి నామ్‌పెన్ చేరుకున్నారు.

నామ్‌పెన్‌ను కంపాంగ్‌చామ్‌లను కలిపే రోడ్డుపై పెద్దస్థాయిన పోరాటం జరుగుతున్నందువల్ల తాము కాంపాంగ్‌చామ్‌లో చిక్కుకొనిపోయినట్టు జర్నలిస్టులు చెప్పారు.

రాష్ట్రంలో 10 సహకార పంచదార ఫ్యాక్టరీలు

ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం అనుమతికోసం నిరీక్షిస్తున్నట్టుమంత్రి శ్రీ భగవంతరావు వెల్లడి

తిరుపతి, మే 17—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకార రంగంలో స్థాపించ సంకల్పించిన పది కొత్త పంచదార ఫ్యాక్టరీలకు సంబంధించి కేంద్రం అనుమతికై నిరీక్షిస్తున్నది.

ఆంధ్రప్రాంతంలో నెల్లూరు రాయలసీమ తెలంగాణాలలో ఒక్కొక్కటి నెలకొల్పుతారు. తెలంగాణాలో పట్టిక్ రంగంలో మరొక పంచదార ఫ్యాక్టరీ. రాయలసీమ ప్రాంతంలోని సిద్దాలలో ప్రయివేటు రంగంలో మరొకటి కూడా రాష్ట్ర ప్రభుత్వ స్థాపించ సంకల్పించింది.

పైగా, ప్రస్తుతమున్న చక్కెర ఫ్యాక్టరీల విస్తరణ కార్యక్రమాన్ని ఈవరకే చేపట్టారని సహకార పంచదార ఫ్యాక్టరీల మంత్రి శ్రీ ఎ. భగవంతరావు తెలియజేశారు.

ప్రస్తుతం రోజుకు వెయ్యి టన్నుల చెరకు అరిచేయగల చక్కెర సహకార

రాయభూపాలపట్నం విద్యుదీకరణ పథకం

— మంత్రి శ్రీ తోటచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, మే 17— తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం పంచాయతీ సమితికి చెందిన రాయభూపాలపట్నంలో ఇటీవల అమలు జరిగిన విద్యుద్దీకరణ పథకానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ నల్లల సత్యం స్వాగతం పలికారు.

ఈ పథకానికి రు. 96 320 లు కాగా, పెద్దాపురం భూమి తనఖా బ్యాంకివారు రు. 45 వేలను ఋణంగా మంజూరు చేశారు.

ఈ పథకం వలన 126 ఎకరాల భూమి అదనంగా సాగులోకి రాగలదని అంచనా.

శ్రీ చెంచు రామానాయుడు

పెద్దాపురం, మే 17— ఆంధ్రప్రదేశ్ పౌరపరిపాలన, పశుసంవర్ధక శాఖామంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడు ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంగా పురపాలక సంఘం భవనంలో వైస్-చైర్మన్ శ్రీ వల్లా రామారావు మంత్రికి స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ రామానాయుడు ప్రసంగిస్తూ, పారిశుద్ధ్యం విషయంలో పెద్దాపురం మునిసిపాలిటీ తగుశ్రద్ధ తీసికొంటున్నదని ప్రశంసించారు.

మంత్రి ముందుగా పెద్దాపురంలోని కొన్ని వీధులను కారులో తిరిగి చూసిన పిమ్మట ఆ విధంగా అన్నారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి

మైకొగని యజమాని హత్య జరిగిన గ్రామం సందర్శన

నెల్లూరు, మే 17 — గత ఆదివారం నాడు ముగురు నక్సలైట్లు, మైకొగని యజమాని, భూస్వామి శ్రీ నెల్లూరు వెంకటరెడ్డిని హత్యచేసిన మద్దురాపల్లి గ్రామాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి మొన్న సందర్శించారు. శ్రీ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి తమ సానుభూతి ప్రకటించారు.

రెవిన్యూ మంత్రి వెంట నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయరామారావు ప్రభృతులు వున్నారు.

మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి సందర్శన

రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి కూడా గత మంగళవారంనాడు మద్దురాపల్లి సందర్శించి స్వర్గీయ నెల్లూరు వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి వెంట నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎ. వెంకటరెడ్డి కూడా వున్నారు.

అనంతరం ఇక్కడకు ఆరు మైళ్ళ దూరానగల అయినమడుగు గ్రామం వద్ద గ్రామీణ సహకార బ్యాంకి కొఆరేటివ్ రైస్ మిల్లుకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.



రాజ్యసభ సభ్యులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌కు మొన్న కౌతరంలో సన్మానం జరిగింది. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగార్లనుకూడా చిత్రంలో చూడవచ్చు.

800 ఓట్ల విలువ రు.50,000 !!

గాజుమండి, మే 17— కొంతకాలం క్రితం తూర్పు గోదావరి జిల్లాలోని కపిలేశ్వరపురం పంచాయతీ సమితికి చెందిన యెంకగండి గ్రామ పంచాయతి ఎన్నికలలో 800 ఓట్లను రు. 50,000 కు వేలంపాడినట్లు రాష్ట్ర హిందూధర్మాదాయ సంస్థల మంత్రి శ్రీ రామలింగరాజు చెప్పారు.

ఇక్కడికి 20 మైళ్ళలోవున్న కపిలేశ్వరపురంలో మొన్నరాత్రి ఒక సభలో శ్రీ రాజు మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

మంచి వాళ్ళను, నిజాయితీపరులను ఎన్నుకోవాలని కోరారు.

వివాహ మహోత్సవాలు

విజయవాడ, మే 17 — విజయవాడ చేంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీ ప్రధానకార్యదర్శి శ్రీ సోమరాజు ఆంజనేయులు పంతులు జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి శ్రీహరి రావు కుమార్తెను చిరంజీవి సుబ్బారావుకు గుంటూరువాస్తవ్యులు శ్రీ మొవ్వా మాణిక్యరావు కనిష్ఠ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సత్యవతికి గుంటూరులో వివాహం మే 10వ తేదీ ఉదయం వైభవోపేతంగా జరిగినది.

ఆ సందర్భంలో విజయవాడ లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమంటపంలో రిసెప్షన్ జరిగినది. పట్టణంలోని పురజనులు, పెద్దక్క ప్రముఖులు పలువురు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

చిలకలూరిపేట, మే 17— విజయవాడ వాస్తవ్యులు శ్రీ పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యం తృతీయ పుత్రుడు చిరంజీవి శివశంకరశాస్త్రికి చిలకలూరిపేట వాస్తవ్యులు శ్రీ లంకా సీతారామయ్య ప్రథమ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సావిత్రికి 16 వ తేదీ ఉదయం చిలకలూరిపేట (పందరీపురం) లో వధువు తాతగారైన శ్రీ జనస్వామి హనుమయ్య స్వగృహమందు అతి వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది. ఎలువురు బంధు మిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

* * *

పిఠాపురం, మే 17— యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ అసిస్టెంటు మేనేజరు శ్రీ బొంగు వెంకట్రావు జ్యేష్ఠ కుమార్తె సౌభాగ్యవతి జానకికి, భవిశ్యోత్తమ ప్రముఖులు శ్రీ తరుపతి నారాయణస్వామి కుమారుడు చిరంజీవి ఈశ్వరదాసుకు ఏవవ తేదీన ఇక్కడ వైభవోపేతంగా వివాహ మహోత్సవం జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

పెద్దాపురం, మే 17— స్థానిక ప్రముఖ వ్యాపారి శ్రీ ముదపాక వెంకట్రావు ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి సత్యవేణికి, తుని గోల్డ్ మెర్చంట్ శ్రీ పిల్లాయం రామమూర్తి జ్యేష్ఠపుత్రుడు చిరంజీవి సత్యనారాయణకు ఎనిమిదవ తేదీన కళ్యాణవేదిక స్వగృహంలో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

మార్కాపురం, మే 17— ఈ పట్టణ ప్రముఖ వ్యాపారి, కంట్రాక్టరు శ్రీ కృష్ణా పట్టణ సత్యనారాయణ కుమార్తె సౌభాగ్యవతి మహాలక్ష్మికి, శ్రీ తోటపల్లి రాఘవయ్య ఏకైక పుత్రుడు చిరంజీవి ప్రసాదికు వైభవంగా నాలుగోజులపాటు వివాహంచేశారు. ముహూర్తానికి వందలాది బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

కొండపల్లి, మే 17— స్థానిక వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ దూసగుంట్ల వెంకటేశ్వర్లు జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి వెంకట [illegible] గోళ్ళ మారిరాజు తృతీయ పుత్రిక [illegible] ఇందిరవల్లి వివాహానికి ఎనిమిదవ తేదీన ఎలూరులో వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది. పెద్ద ప్రముఖులు అశేషమంది వధూవరులను ఆశీర్వదించారు.

పల్లా [illegible] జిల్లా [illegible] వర్తక [illegible] 16 — [illegible] జిల్లా [illegible] డివిజన్లలో, [illegible] బార్ సబ్ [illegible] లో [illegible] జరిగినది. [illegible] వంది పిల్లలు. [illegible]

ఆకాశవాణి

మంగళవారం, మే 19

విజయవాడ

(మీ 357-1 840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి. 6-50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వయొలిన్, 8-15 ఆంగ్లంలో వార్తలు. 8-30 కె రాజారమణి. మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి. 1-30 ఆంగ్లంలో వార్తలు. 1.40 వనితా పంటలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 పురాణ కాలక్షేపం. 6.25 వ్యవసాయదారులకు, 6-30 కల్పలత. 7.00 తెలుగులో వార్తలు. 7-15 సంజీవనులు, 7-45 రేడియో వార్తావాహిని. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9-15 సంక్షిప్త శబ్ద చిత్రం, 10-30 ఆంగ్లంలోవార్తలు, 10-35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు. 7-15 విజయవాణి పలె. 7.45 సంక్షిప్త సం. 8-15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12-30 కార్మిక కార్యక్రమం. 1.00 వనితావాణి [illegible] ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ [illegible] తెలుగులోవార్తలు, 2.00 వాతావరణ [illegible], 5.55 ప్రసార విశేషాలు. 6.00 [illegible]లో వార్తలు. 6.05 ప్రాంతీయ [illegible] 6.25 వ్యవసాయదారులకు వార్తలు [illegible]. 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి [illegible]00 తెలుగులోవార్తలు 7-15 సంగీతం, 7.45 వార్తావాహిని, [illegible] లలిత సంగీతం, 8.40 గానసుధ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9-15 సంక్షిప్త శబ్ద చిత్రం, 10-35 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1065) కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లములోవార్తలు, 6.45 సుగంధసంగీతం, 2.00 కాష్ఠాతరంగ్. 2-10 ఉర్దూలోవార్తలు. 8-45 హిందీలో వార్తలు. 9.00 చిత్రవళి. 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6-30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6-45 సంగీతామృతం. 8.05 వాద్య సంగీతం. 8-45 చిత్రగానం. 10-55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.00 శ్రీలకు. 1-30 చిత్రగానం. 1.40 వాద్యగోష్ఠి. సా॥ 5.30 సంగీతపాఠం. 6.00 కార్యక్రమ వివరణ. 7.30 వ్యవసాయదారులకు. 8-15 వీణ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9-15 తిరుచ్చి నుంచి రిలే. 11.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి. 8.00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలో వార్తలు. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6-05 కార్యక్రమవివరణ. 7.00 తెలుగులోవార్తలు. 7.15 చిత్రగానం, 9.00 ఆంగ్లంలోవార్తలు 10.30 ఆంగ్లంలో వార్తలు. 10-35 ప్రసార సమాప్తి.

ఆలూరు తాలూకాలో మంచినీటి ఎద్దడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మే 17— కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా ఖాజీపురం, జి. కొటాల, గుమ్మనూరు, దేగులహాల్, పీరనహాల్ గ్రామాలలో లారీల ద్వారా మంచినీటిని వెంటనే సరఫరా చేయకుంటే ప్రజలు నీటికోసం ప్రాణాలను పోగొట్టుకోవలసి వస్తుందని ఆలూరు సమితి అధ్యక్షులు శ్రీ పి. లింగారెడ్డి తెలియ చేశారు.

"ఆలూరు తాలూకా కొన్ని గ్రామాలలో రిగ్గుల ద్వారా బావులను త్రవ్వినప్పటికి మంచినీరు పడలేదు. తత్వాత రిగ్గులు చెడిపోయాయి. కొన్ని గ్రామాలలో వారం రోజుల నుంచి స్నానాలు చేయకుండా, మూడు, నాలుగు మైళ్ళ దూరం వెళ్ళి మనుషులతోపాటు పశువులకు కూడా నీటిని తెచ్చుకొంటున్నారు" అని ఆయన వివరించి, వెంటనే మంచినీటి సదుపాయాలను కల్పించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

గుంటూరులో అంధులు, వికలాంగుల విద్యా, శరణాలయం

అభ్యర్థుల చేరికకై శ్రీమతి జయప్రదాదేవి విజ్ఞప్తి

గుంటూరు, మే 17— గత పదిహేను సంవత్సరాలుగా ఇక్కడ నిర్వహిస్తున్న వికలాంగులు, అంధుల శరణాలయం, విద్యాలయాన్ని తిరిగి వచ్చేనెల మూడవ తేదీన ప్రారంభిస్తారు.

అంధులకు ఒకటినుంచి అయిదవతరగతి వరకు ప్రత్యేక బ్రెయిలీ విద్యావిధానంలో ఉచిత విద్యను, భోజన, వసతిసౌకర్యం కల్పిస్తారు.

వికలాంగులకు మూడు నుంచి పదవతరగతి చదివేవారికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కలిగిస్తారు.

అభ్యర్థులుగా చేరగోరేవారు "శ్రీమతి అపుల జయప్రదాదేవి, వ్యవస్థాపకులు, వికలాంగులు — అంధుల శరణాలయం, బృందావన్ కాలనీ, గుంటూరు-2" చిరునామాకు వ్రాసి ఈ నెల 25వ తేదీలోపల దరఖాస్తులను పొందవచ్చు.

కొత్తపేట సమితి ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవాలు

రెండురోజులపాటు నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, మే 17— తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట సమితికి చెందిన ప్రాథమిక పాఠశాలల ద్వితీయ వార్షికోత్సవాలను కొత్తపేటలోని స్పెషల్ సమితి ప్రాథమిక పాఠశాలలో ఇటీవల రెండు రోజులపాటు జరిపారు.

మొదటి రోజున బి. డి. ఓ. శ్రీ తట్టపర్తి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్కౌట్స్, గైడ్స్ పతాకావిష్కరణను శ్రీ జి. సి. దాసు గావించారు, రెడ్‌క్రాస్ పతాకాన్ని శ్రీమతి ఆర్. సి. ఎలిజబెత్ ఆవిష్కరించారు. శ్రీ డి. వీరభద్రరావు పస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

సభలో సర్వశ్రీ తటవర్తి సుబ్బారావు, పి. వెంకట రామారావు, కె. రామమూర్తి ఉపన్యసించారు. శ్రీ పి. రాజగోపాలరావుకు నూతన వస్త్రాలను బహూకరించి సన్మానం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. వెంకట రామారావు బహుమతి ప్రదానం చేశారు.

సభలో శ్రీయుతులు పి. రాజగోపాలరావు జి. పుల్లయ్య ప్రసంగించారు. శ్రీ వి. రవీంద్రుడు వందన సమర్పణం చేశారు. అయ్యగారి సోమేశ్వరరావు వాద్య సంగీతాన్ని వినిపించారు.

కురువాడు జిల్లాపరిషత్తు డిప్యూటీ సెక్రటరీ శ్రీ వై. సాంబశివరావు జాతీయ పతాకాన్ని జూనియర్ ప్రిన్సిపాల్ శ్రీ జె. వీరభద్రరావు స్కౌట్స్, గైడ్సు పతాకాన్ని, శ్రీ కె. జనార్దనరావు రెడ్‌క్రాస్ పతాకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం జరిగిన మహా సభకు కొత్తపేట సమితి ప్రెసిడెంట్ శ్రీ చింతం వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ నెమాని సూర్యనారాయణ నివేదికను సమర్పించారు. శ్రీ కె. వీరభద్రరావు, శ్రీ కె. ఎల్. నారాయణ విద్యావన పత్రాలను సమర్పించారు, శ్రీ కరీంఖాన్, శ్రీ జి. పుల్లయ్య స్వాగతం పలికారు.

పాల్వంచవద్ద కొట్లాట

ముగ్గురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మే 17— పాల్వంచ వద్ద వున్న కొత్తగూడెం థర్మల్ సేషన్ ఉద్యోగులలోని రెండు ముఠాల వారు కొట్లుకొనగా ముగ్గురికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. క్వార్టర్స్‌లోని కొందరి ఇళ్ళపై రాళ్ళు రువ్విన సంఘటనలు కూడా తెలియవస్తున్నాయి.

ఒక వర్గం ఉద్యోగులు జరుపుతున్న నిరశనదీక్ష అయిదవరోజు ప్రవేశించింది.

హాస్టల్స్ సెక్రటరీలు

కర్నూలు, మే 17— ఇటీవల కర్నూలు జిల్లా హాస్టల్స్ సెక్రటరీల సంఘం మహాజనసభ జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా హరిజన గిరిజన గిరిజన వెనుకబడిన తరగతులవారి వసతి గృహాలవారి సదస్సు కూడా జరిగినది.

జిల్లా సంఘం కార్యవర్గం ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు : శ్రీ డి. గోవిందదాసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. కె. లింగం, కార్యదర్శి శ్రీ సి. రంగయ్య.

సభ్యులు శ్రీయుతులు కె. లక్ష్మయ్య, ఎం. లాలప్ప, డి. ఓబయ్య, పి. నాగప్ప, పి. జేనియల్, హరిజన రంగయ్య, డి. ఓబులదాసు, ఎస్. దాబు.

కర్నూలు పట్టణ ఉపాధ్యాయ పరిషత్తు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మే 17 — పట్టణం ఉపాధ్యాయ పరిషత్తు సాధారణ సమావేశం ఇటీవల జరిగినది. తిరిగి శ్రీమతి జి. కోమలరాణి అధ్యక్షురాలుగా ఎన్నికయారు.

ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు :

ఉపాధ్యక్షులు : శ్రీ కె ఉబెదుర్ రహీం, ప్రధాన కార్యదర్శి : శ్రీ జి. జయరాజు సహాయ కార్యదర్శి : శ్రీ ఎం. గులాం మహబూబ్.

సభ్యులు : శ్రీమతి ఎ. శేషమ్మ, ఎ. ఆశీర్వాదమ్మ, ఎం. పీటరు, అల్లబుక్స్, మహమద్ యూసఫ్, జె. సుదర్శనం, ఆర్. సి. జాన్, ఎ. సుందరం, మహమ్మద్ ఇబ్రహీం, నజీర్ అహమ్మద్.

పసుపు వ్యాపారులకు అప్పు

'ఆంధ్రబ్యాంకి' చైయిర్మన్‌చే తెనాలిలో పదిలక్షల గ్రాంటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మే 17— మొన్న ఆంధ్ర బ్యాంకిచైయిర్మన్ శ్రీ కె.గోపాలరావు తెనాలి వచ్చిన సందర్భంగా శ్రీ నిమ్మగడ్డ వెంకట్రావు శ్రీ కృష్ణారావు మరి అరుగురు కలిసి పసుపు వ్యాపారుల దుస్థితిని వివరించారు.

పసుపు వ్యాపారస్తుల బాధల నివారణకు వెనువెంటనే పది లక్షల రూపాయలను అప్పుగా ఆయన గ్రాంటుచేశారు.

శ్రీ గోపాలరావు తెనాలి తాలూకాలోని అప్పర్తలూరు, కూచిపూడి గ్రామాలను సందర్శించి అక్కడ రైతులకు కృష్ణర్ బ్యాంకులు పనిచేసే విధానాన్ని వివరించారు.

ఆ బ్యాంకులు వారానికి రెండు వర్యాయాలు పనిచేయగలవని ఆయన చెప్పారు.

శ్రీ బి. ఎస్. రావు, శ్రీ జి. వి. ఎస్ రావు చైర్మన్ వెంట వెళ్ళారు.

రైతుల పర్యటన

తెనాలి, మే 16 — కరీం నగం పంచాయతి సమితి నుంచి ఎనమండుగురు రైతులు నలుగురు కాటన్ ఎక్స్‌టెన్షన్ అప్పర్ వర్క్స్ ఆధ్వర్యాన తెనాలి తాలూకాలోని కృష్ణా కాటన్ ఎ. సి. 122 భూములను చూడడానికి మొన్న వచ్చారు.

ఈ బృందంవారు జాగర్లమూడిలోని కృష్ణా కాటన్ భూములను, తెనాలిలోని కాటన్ రిసెర్చి భూములను తిలకించారు.

కోనసీమలో మామిడి కాయకు గిరాకి

వంద రు. 30 వరకు వున్న వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, మే 17— ఇక్కడ ఉత్తర గాయలకు ముఖ్యంగా అవకాయకు పనికి వచ్చే మామిడికాయధర ఈ సంవత్సరం వంద 15 నుండి రు. 30 వరకు ఉన్నది.

గత నవంబరులో సంభవించిన తుపాను వల్ల ఎక్కువగా మామిడివెట్లు నేలమీద పోయి నందున ఇక్కడ మామిడికాయకు కరువు వచ్చింది.

బాలామంది మధ్యవర్తగతి. తక్కువఅదాయం వచ్చేవారు పేద కుటుంబీకులు ఈ సంవత్సరం అవకాయ మిగిలిన ఊరగాయలు, పెట్టుకోవడం విరమించుకొంటున్నారు,

గత సంవత్సరం వరకు నిటిధర వంద అయిదు నుండి పది రూపాయల వరకూ ఉండేది.

He calls 6 places 'Home' (he's a salesman) yet he reads a NEWSPAPER every day



Which other medium is so easily available to thousands like him, every day, at so little cost?

Tradesman's tour. Salesman's journey cycle. Men constantly on the move. Almost no permanent address. How do you reach them? Well, wherever they are, in Bombay or Barmer, Calcutta or Kozikhode, Madurai or Mettupalayam you can be sure of one thing—they're buying the morning paper, they are picking up their favourite magazines. It's the one thing available everywhere.

Wherever they are, they want to keep in touch with the world of trade and business, buying and selling opportunities, entertainment, stocks, shares and prices. A solid 50%* of just the sales and working class people alone read Newspapers. The readership of advertisements in Periodicals too is as high as 50.4%* in the Rs. 301 to 500 earning group. And it rises steadily with better education** and better earning capacity, reaching a high 61.9% amongst post-graduates.

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

* (A.S.P. Readership Survey.)

** (Remember literacy is growing in this country at the rate of 5 million persons per year—and readership is growing with it)

Address through the Press —it costs far less

INS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/160/IENS

తొమ్మిది నెలలుగా లేడీ డాక్టరులేని ఆస్పత్రి

సిరిసిల్లలో స్త్రీల ఇబ్బందులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, మే 17— కరీంనగరం జిల్లా సిరిసిల్లలోని తాలూకా ప్రభుత్వం ఆసుపత్రిలో సుమారు తొమ్మిది నెలలుగా లేడీ డాక్టరు లేని కారణంగా స్త్రీలు పెక్కు ఇబ్బందులకు గురవుతున్నారు.

స్థానిక ప్రజలు ప్రభుత్వానికి పెన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయినది.

అధికారులు వెంటనే ఈ ఆసుపత్రికి లేడీ డాక్టరు నియమించవలెనని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ విగ్రహం ప్రతిష్ఠాపనకు తెనాలిలో సన్నాహాలు

తెనాలి మే 17 — కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఇక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో విగ్రహం పేదికకు మొన్న ఇక్కడ అది ఆంధ్ర, అది ఆంధ్ర వైష్ణవ సంఘం నాయకులు శ్రీ బుల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. వచ్చేనెలలో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుంది.

కర్నూలులో రైల్వే సాంఘిక సంక్షేమ కేంద్రం కార్యవర్గం

కర్నూలు, మే 17 — దక్షిణ మధ్య రైల్వే సాంఘిక సంక్షేమ కేంద్రం కార్యవర్గం కింది వారు మొన్న ఎన్నికయారు :

అధ్యక్షుడు : శ్రీ ఎ. సౌందరపాండ్యన్ ఉపాధ్యక్షులు : శ్రీ రాంసింగ్, శ్రీ ఎం. రహమతుల్లా, శ్రీ ఎం. ఎ. వహాబ్. కార్యదర్శి శ్రీ [illegible] అన్నారావు. సహాయ కార్యదర్శి శ్రీ [illegible] లక్ష్మయ్య, కోశాధికారి శ్రీ [illegible] రాజగోపాల్.

క్రీడాభిరామం

గుజరాత్, మైసూరు ఫైనల్స్‌కు చేరిక

జాతీయ కోకో ఛాంపియన్‌షిప్ పోటీలలో

బెంగుళూరు, మే 17 —

ఇక్కడ జరుగుతున్న జాతీయ కోకో ఛాంపియన్ షిప్స్‌లో గుజరాత్ పురుషుల, మహిళల జట్టులు నేటి ఉదయం ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

సెమి ఫైనల్స్‌లో, పురుషుల పోటీలో హోల్డర్స్ మహారాష్ట్రను, స్త్రీల పోటీలో విదర్భ జట్టును విజేతలు ఓడించారు.

రెండు ఫైనల్స్ నేటి సాయంత్రం జరుగుతాయి.

గత సంవత్సరం రన్నర్స్ అయిన గుజరాత్ పురుషుల జట్టు ఫైనల్స్‌లో మైసూరు లోను, మహిళల జట్టు మధ్యభారత్ జట్టు లోను పోటీపడతాయి.

అంతకుముందు మైసూరుస్కోరు 12-11తో విదర్భ జట్టును ఓడించింది.

మధ్యభారత్ మహిళల జట్టు స్కోరు 5.4 తో మైసూరుపై విజయం పొందింది

పోటీల నిర్వాహణ సంఘం, చీరాల చిరునామాకు ముందుగా తెలియజేయవలసి వున్నది.

అత్తిలిలో జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు

అత్తిలి, మే 17— ఈ నెల 27 వ తేదీ నుంచి అత్తిలిలో శ్రీ బండి విశ్వేశ్వరరావు మెమోరియల్ ఆల్ ఇండియా జూనియర్ టోర్నమెంట్సు జరుగుతాయి.

పోటీలలో పాల్గొనేవారు 21 వ తేదీనాటికి దరఖాస్తులను పోరిశెటి శ్రీరామమూర్తి, టోర్నమెంటు సెక్రటరీ, అత్తిలి, తణుకు తాలూకా" చిరునామాకు తెలపవలసివున్నది.

విజయపురిలో టెన్నిస్ పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, మే 17— హిల్ కాలనీలోవ నాగార్జునసాగరు క్లబ్ ఆధ్వర్యాన ఆరవ వార్షికోత్సవ టెన్నిస్ టోర్నమెంట్సు జరిగాయి.

నాగార్జునసాగరు కెనాల్స్ సూపరింటెండింగ్ ఇంజనీరు, క్లబ్బు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. సుబ్బారావు పోటీలకు ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంగా వచ్చిన శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షతన సభజరిగినది.

పోటీలలో విజేతలకు నల్లగొండజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. పి. భాస్కరరావు బహుమతి ప్రదానం చేశారు. క్లబ్బు కార్యదర్శి శ్రీ జి. వి. ఎస్. రాజు వందన సమర్పణ కావిస్తూ ఈ పోటీలలో పక్కన ప్రాంతాలనుంచి 16 సింగిల్స్ టీములు, 14 డబుల్స్ టీములు పాల్గొన్నాయని తెలిపారు.

సింగిల్స్, విన్నర్సు శ్రీ జగన్నాథరావు, శ్రీశైలం. రన్నర్సు శ్రీ శరణప్ప, నాగార్జునసాగరు.

డబుల్స్: విన్నర్స్: శ్రీ చలపతి, శ్రీ జగన్నాథరావు, శ్రీశైలం. రన్నర్సు: శ్రీ జనార్దనరావు, శ్రీ కె.వి.ఎస్.ఎన్. రాజు, నాగార్జునసాగర్.

చీరాలలో ఫుట్‌బాల్ పోటీలు

చీరాల, మే 17— ఈ నెల 25వ తేదీ నుండి చీరాలలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అటల పోటీలను నిర్వహిస్తాడు.

పోటీలలో పాల్గొన దలచిన టీములవారు శ్రీ అంతర్వేది, కార్యదర్శి, ఫుట్‌బాల్ ఆటల

పసికందుల పెన్నెలచిందులు
శ్రీ గిరిజా గైడ్సు
3.4.5 తరగతులకు
ప్రతిగైడునందు
అన్నిసబ్జక్టుండుంటాయి!
పదో మార్పుతి!

వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం మెదక్‌లో పాల శీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

మోటారు వాహనాలపై అదనపు పన్నులు

విధించే అవకాశం మ్రుగ్గ్యమని రాష్ట్ర రవాణామంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

తిరుపతి, మే 17—

ఆంధ్ర ప్రదేశ్‌లోని మోటారు వాహనాలపై పన్నుల విధింపు గరిష్ఠ స్థాయికి చేరుకొన్నదని, ఈ రంగంలో అదనంగా పన్నులు విధించడానికి ఎట్టి అవకాశం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నిన్న అంగీకరించారు.

పొరుగు రాష్ట్రాలలో పోలిస్తే వాహనాలపై పన్ను ఆంధ్రప్రదేశ్‌లో అధికం.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ త్వరలోనే కర్నూలుజిల్లాల వి శ్రీశైలంనుంచి మైసూరులోని రాయచూరు, బెంగుళూరు, గుల్బర్గా, తదితర కేంద్రాలకు బస్సులు నడపగలదని మంత్రి ప్రకటించారు.

విశాఖపట్నంనుంచి ఒరిస్సాలోని కొరాపుట్, పూరి, బరంపూర్, తదితర స్థలాలకు బస్సులు నడిపాలని సంకల్పిస్తున్నట్టు కూడా ఆయన తెలిపారు.

గత కొద్ది సంవత్సరాల క్రితం మూడు కోట్ల రూపాయలు మాత్రమేవున్న రాష్ట్ర రవాణా సర్వీసుల ఆదాయం 13 కోట్లకు పెరిగిందని రవాణా మంత్రి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య నడుపు రవాణా ట్రక్కులను నడపడానికి 11 వందల పర్మిట్లు జారీ చేశారని, అదేవిధంగా మధ్యప్రదేశ్‌కు ఈ సర్వీసులను నడపడానికి పర్మిట్లు మంజూరు చేశారని మంత్రి చెప్పారు.

"తుంగభద్ర డ్రెయిన్ పనిపై అపోహలకు తావులేదు"

ప్రభుత్వం సకల చర్యలు గైకొంటున్నదని మీడియం ఇరిగేషన్‌మంత్రి నారపరెడ్డి పకటన

హైదరాబాద్, మే 17—

తుంగభద్ర డ్రెయిన్ పని అమలుజరపడంపై ఎట్టి అపోహలకు తావులేదని రాష్ట్ర మధ్యతరహా నీటి పారుదల, వరద నివారణ శాఖ మంత్రి శ్రీ ఆర్. నారపరెడ్డి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ నారపరెడ్డి ఒకప్రకటనచేస్తూ, తుంగభద్ర డ్రెయిన్ పనులు సక్రమంగా అమలు ప్రభుత్వం సకల చర్యలు గైకొంటున్నదని జరగడం లేదన్న అపోహలు వ్యాప్తినొందా వివరించారు.

తుంగభద్ర డ్రెయిన్ అభివృద్ధికి దాదాపు ఇరవై లక్షలు వ్యయపడ్డే పెండ్లు పిలిచారని, కంట్రాక్టర్లతో ఒప్పందాలుకుదుర్చుకొంటున్నారని ఆయన తెలిపారు.

ఇంతేకాకుండా, తూర్పు తుంగభద్ర డ్రెయిన్‌లో డ్రెడ్జింగ్ కార్యక్రమాల నిమిత్తం 24 లక్షల మేరకు పెండ్లు పిలిచారని, డ్రెయిన్లు నీటిలోవున్నప్పటికీ పనిని అమలు జరిపే నిమిత్తం డ్రెడ్జింగ్ కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలియచేశారు.

తుంగభద్ర ఫీడర్ డ్రెయిన్ల పని కూడా చేపట్టారని, ఈ సంవత్సరం మార్చి 31 వరకు వీటి లక్షల 73 వేల భర్తీచేశారని, మిగతాపని కొనసాగుతున్నదని, అందుచేత ఈ విషయంలో అపోహపడవలసిన పని లేదని మంత్రి వివరించారు.

ప్రొద్దుటూరులో స్టాఫ్ నర్సు ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మే 17 - ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న శ్రీమతి అలవేలమ్మ విషంతాగి ఆత్మహత్య చేసికొన్నట్టు తెలుస్తున్నది.

శ్రీమతి అలవేలమ్మ వయస్సు 25 సంవత్సరాలు. ఆమె గత మంగళవారం రాత్రి డ్యూటీలో వుండగా ఈ దుర్ఘటన జరిగింది.

ప్రొద్దుటూరు పోలీసువారు విచారణ జరుపుతున్నారు.

జయంతి
మీ సరకులను
ప్రపంచంలో
ఎక్కడికైనా రవాణా చేస్తుంది.



అనుకూలమైన బర్త్సు, క్యాబిన్లు, టాంకర్లు, టర్/అయిల్ క్యారియర్లు, యింకా సరకులను తీసుకు వెళ్ళే ఓడల్లో.
జయంతి షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్
రెజిస్టర్డ్ ఆఫీసు నెం: 1, 42-కాలాత్ కాడపే, బొంబాయి-1.
టెలిఫోన్: 214334 (5 లైన్లు) టెలిగ్రాములు: అవిజయంత
మేనేజింగ్ ఏజంట్లు:
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(కార్పొరేట్ ప్రభుత్వ సంస్థ)

పనిలో విశ్రాంతిలో
ఆనందం పొందాలనీయండి
గొప్ప రుచికి A-1 డస్ట్
సువాసన పూరితం—
డబ్బు ఆదా చేస్తుంది!



బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ

వినికిడి సమస్యా

మా శ్రవణసాధన సంహోదారుని సంప్రతింపండి. ఉచితంగా సలహా ఇవ్వగలరు. మరియు వారు మీకు సరికొత్త ఆర్బీ-ఓటికన్ ట్రాన్సిస్టరైజ్డ్ హియరింగ్ సాధనమును ప్రదర్శనమూలా ఉచితంగా చూపించి, మీ చెవుకు తగిన సాధనమును నిర్ణయించెదరు.
స్పెక్టకల్ పరిమి పాకెట్ హెడ్సు లభించును.
మీకు కావలసిన హియరింగ్ సాధనమునకు వీరిద్వారా మీ ఆర్డరు పంపండి.

ప్రదేశం	అడ్రసు	తేదీలు
కాకినాడ	ద్వారక లంచ్ హోమ్ రాజా రామమోహన్‌రాయ్ రోడ్	మే 20, 21
రాజమండ్రి	కాంతి నివాస్, మెయిన్ రోడ్.	మే 22, 23
భీమవరం	శంకర్ కేఫ్, తాలూకాఆఫీసు ఎదురుగా	మే 24, 25
గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణభవన్, బోర్డింగ్&లాడ్జింగ్ స్టేషన్ రోడ్, గుంటూరు-1.	మే 26, 27
విజయవాడ	వెల్‌కం హోటల్, గాంధీనగర్.	మే 28, 29

సమయములు వేళలు : ఉ॥ 9 నుండి మ॥ 1 వరకు, మ॥ 2 నుండి సా॥ 6 వరకు } హోటల్స్ వద్ద
(డీలర్లు మరియు వారి కన్‌సల్టెంట్ వేళలు వారి పని వేళలనుబట్టి వుండగలవు)
ఆదివారం దినమున మ॥ 1-30 వరకు మాత్రమే.
HEARING AID CENTRE,
Post Box No. 7041, Bombay - 28.
Branch: 13 Sivagnanam Road, Pondy Bazaar, T. Nagar, Madras-17.
Chari

నిజామ్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్ స్పోర్టింగ్ జట్టుపై ఆర్టిల్లరీసెంటర్ గెలుపు

హైదరాబాద్, మే 17—గోషా మహల్ స్టేడియంవద్ద జరుగుతున్న నిజామ్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్సు రెండవ రోజు నిన్న హైదరాబాద్ ఆర్టిల్లరీ సెంటర్ స్కోరు 10-1తో హైదరాబాద్ స్పోర్టింగ్ జట్టును ఓడించింది

విజేతల జట్టులోని ఇన్‌సైడ్ రైట్ బ్రిడ్‌లాల్ హ్యాట్‌ట్రిక్ చేశాడు.

ఈ నెల 29న జరిగే రెండవ రౌండులో ఆర్టిల్లరీ సెంటర్, ఆంధ్ర ప్రదేశ్ పోలీసు జట్టుతో ఆడుతుంది.

అరకులోయ, మే 17— విశాఖ జిల్లా అరకులోయ శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం 17 నుంచి 22 వ తేదీ వరకు పెద్దఎత్తున జరుగుతుందని దేవస్థానం కమిటీ సెక్రటరీ శ్రీ పి. రామమూర్తి తెలియచేశారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor Narla Venkateswara Rao.